# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 263 (కాంప్లిమెంటరీ కాపీ) 7-6 - 2024 పేజీలు : 14

Digital Edition




## మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో సందడి

వివరాలు 2లో.

మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో జనసేన విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. తమ్ముడు గెలవడంతో కుటుంబం అంతా ఆనందలో మునిగితేలింది. పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు మెగాస్టార్ చిరంజీవి ఘన స్వాగతం పలికారు.



## స్టాక్ మార్కెట్‌లో భారీ స్కామ్

వివరాలు 2లో.

స్టాక్ మార్కెట్ల స్కాంపై జేపీసీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. జూన్ 3న స్టాక్ మార్కెట్లు స్టాక్ మార్కెట్లు పెరుగుతాయని హోంమంత్రి చెప్పారని.. ఈ విషయం ఆయనకు ఎలా తెలుసని ప్రశ్నించారు.

## చంద్రబాబుకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు



హైదరాబాద్,

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు సిఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న తరుణంలో రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని రేవంత్ ఆకాంక్షించారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న విభజన సమస్యలను పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి 135, జనసేన 21, వైఎస్ఆర్ సిపి 11, బిజెపి 8 సీట్లలో గెలిచిన విషయం తెలిసిందే. 175 సీట్లకు ఎన్‌డిఎ కూటమి 164 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.

## బీజేపీ ఎంపీలు టచ్‌లో ఉన్నారు: మమతా బెనర్జీ



హైదరాబాద్

బీజేపీ నుంచి గెలిచిన ముగ్గురు ఎంపీలు తమతో టచ్‌లో ఉన్నారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. అయితే దీనిని బీజేపీ ఖండించింది. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ 29 సీట్లు, బీజేపీ 12 సీట్లు గెలుచుకుంది. అయితే బీజేపీకి చెందిన ఎంపీలు తమతో టచ్‌లో ఉన్నారని తృణమూల్ తెలిపింది. ఈ ప్రచారంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. తృణమూల్ కాంగ్రెస్ వ్యాఖ్యల్లో ఎలాంటి వాస్తవం లేదని పేర్కొంది.

# సీఎం రేవంత్‌తో వివేక్ భేటి

## గడ్డం వంశీకృష్ణను అభినందించిన సీఎం

హైదరాబాద్,



హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తదితరులు మర్యాదపూర్వంగా కలిశారు. పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిచిన గడ్డం వంశీకృష్ణను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. వంశీకృష్ణతోపాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, విశాఖ ఇండస్ట్రీస్ ఎండీ గడ్డం సరోజ వివేక్ ఉన్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో తెలంగాణలో 17 లోక్ సభ స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు సాధించి తమ పాలనకు రెఫరెండంగా చాటుకుంది. పెద్దపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ ఎంపీగా గడ్డం వంశీకృష్ణ దాదాపు లక్షా 30 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజ యం సా ధించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజవర్గంలో 15 లక్షల 96 వేల 430 ఓట్లకుగాను 10లక్షల 83 వేల 453 ఓట్లు పోలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు 4లక్షల 80వేల 994 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి గొమాసే శ్రీనివాస్‌కు 3లక్షల 49వేల 339 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు 1లక్షల 94వేల 821 ఓట్లు వచ్చాయి. కాం గ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1లక్షల 31వేల 771 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.



## ప్రధాని మోడీతో పవన్ భేటీ

కుమారుడు అకీరా నందన్ పరిచయం

వార్త 2లో

## తెలంగాణ వ్యాప్తంగా బడిబాట ప్రారంభం

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి బడిబాట ప్రారంభమైంది. జూన్ 19వరకు కొనసాగనున్న బడిబాటలో భాగంగా.. ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే వచ్చే విద్యా, అవకాశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించనున్నారు. బడిబాట ప్రోగ్రాంలో భాగంగా జూన్ 12న సీఎం రేవంత్ రెడ్డి స్కూళ్లను పున:ప్రారంభించనున్నారు. పాఠశాలల రీ ఓపెన్ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించనున్నారు.



## రిజర్వేషన్ల రద్దు పేరుతో దుష్ప్రచారం

- కాంగ్రెస్ తప్పుడు ప్రచారంతోనే దెబ్బతిన్నాం
- తెలంగాణ ప్రజల గండెచప్పుడుగా ఉంటాం
- భవిష్యత్‌లో తెలంగాణలో మరింత సత్తా చాటుతాం
- ఎపిలో కూటమి గెలుపుతో మంచి రోజులు
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

వార్త 2లో



## ఈనెల 8న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ:

లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కాబోతోంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్య క్షతన జూన్ 8న ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఉదయం 11:30 గంటలకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించనుంది. లోక్ సభ ఎన్నికల తర్వాత సీడబ్ల్యూసీ తొలిసారి సమావేశం కానుండటంతో ఆసక్తి నెల కొంది. ఈ సమావేశంలో ఎన్నికల ఫలితాలపై ఆత్మ పరిశీలన, అను సరించాల్సిన విధివిధానాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. మరికొన్ని రోజుల్లో కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరబోతోంది. ఈనెల 8 లేదా 9వ తేదీన మూడో సారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో మోదీ ఈ సారి ఇతరులపై ఆధారపడాల్సి పరిస్థితి నెలకొంది.

# తెలంగాణలో బిజెపి సత్తా చాటింది

## కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్రలు ఫలించలేదు: లక్ష్మణ్

న్యూఢిల్లీ,

ఉమ్మడి ఎపికన్నా తెలంగాణలో బిజెపి సత్తా చాటిందని ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఉమ్మడి ఏపీలోనూ బీజేపీకి ఏనాడు 8 ఎంపీ సీట్లు రాలేదన్నారు. ఎంరాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేసి 35శాతం ఓట్లు సాధించామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికలో బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిందన్నారు. మెదక్, కరీంనగర్ లోనూ బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పడిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని లక్ష్మణ్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్ పై ప్రజా వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. భారాస ఎమ్మెల్యే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారని మంత్రులు చెబుతున్నారని.. ఆ పార్టీ త్వరలోనే ఖాళీ అవుతుందని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం భాజపా ఎంపీలు కట్టుబడి ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు మోదీ ప్రభుత్వాన్ని గెలిపించారని లక్ష్మణ్ అన్నారు.



# ప్రధాని మోడీతో పవన్ భేటీ

## కుమారుడు అకీరా నందన్ పరిచయం

**న్యూఢిల్లీ,**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపా కూటమి జయకేతనం ఎగురవేయడమే గాకుండా.. జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ ఘన విజయాన్ని సాధించింది. ఈ క్రమంలో ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. తాజాగా జరిగిన ఎన్డీయే కూటమి నేతల సమావేశానికి తన కుటుంబంతో సహా హాజరయ్యారు. సతీమణి అన్నాలెజినోవా కొణిదెలతో పాటు తన కుమారుడు అకీరా నందన్‌ను సైతం దిల్లీకి తీసుకెళ్లారు. కూటమి నేతల భేటీ ముగిసిన అనంతరం ప్రధాని మోదీకి తన కుటుంబాన్ని పరిచయం చేశారు. ఈసందర్భంగా అకీరా ప్రధాని మోదీకి నమస్కరిస్తుండగా అతడి భుజంపై చేయి వేసి మోదీ మాట్లాడుతున్న ఫొటో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. ఎన్నికల ఫలితాలు ముగిసిన అనంతరం పవన్‌కల్యాణ్‌కు ఆయన సతీమణి హారతి ఇస్తున్న వీడియోలోనూ వెనక అకీరానే కనిపించాడు. ఆ తర్వాత తెదేపా అధినేత చంద్రబాబు వద్దకు వెళ్లినప్పుడు పవన్.. అకీరాను తీసుకెళ్లారు. చంద్రబాబుకు పరిచయం చేయడమే కాకుండా, ఆయన కాళ్లకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకోమని సూచించారు. ఫలితాల రోజున ఆ ఫొటోలు విపరీతంగా వైరల్ అయ్యాయి.

# మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో సందడి

## అన్నయ్య ఆశీర్వాదం తీసుకున్న పవన్ కళ్యాణ్

## పాదాభివందనం చేసి ఆలింగనం చేసుకున్న తమ్ముడు

## కేక్ కట్‌చేసి..బాణాసంచాతో స్వాగతించిన మెగా ఫ్యామిలీ





**హైదరాబాద్,**

మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో జనసేన విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. తమ్ముడు గెలవడంతో కుటుంబం అంతా ఆనందలో మునిగితేలింది. పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు మెగాస్టార్ చిరంజీవి ఘన స్వాగతం పలికారు. తమ్ముడు పవన్ అన్న చిరంజీవి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. చిరు కూడా తమ్ముడిని ఆలింగనం చేసుకుని అబినందించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ లోని చిరంజీవి నివాసానికి తన భార్య, కొడుకుతో కలిసి పవన్ వెళ్లారు. ఈ సందర్భంగా పవన్‌కు మెగా ఫ్యామిలీ గ్రాండ్ వెల్‌కమ్ చెప్పింది. ఎమ్మెల్యేగా గెలిచాక తొలిసారి పవన్, చిరంజీవి దగ్గరకు వచ్చారు. పవన్ కు పూలమాల వేసి గ్రాండ్ వెల్ కమ్ చెప్పారు చిరంజీవి. కేక్ కట్ చేసి మెగా ఫ్యామిలీ సెలబ్రేట్ చేసుకున్నారు. జనసేన కార్యకర్తులు, అభిమానులు పెద్ద ఎత్తున చిరంజీవి నివాసానికి చేరుకుని టపాసులు కాల్చారు. ఈ సెలబ్రేషన్స్ కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. జూన్ 4న మంగళవారం వెలువడిన ఏపీ ఎన్నికల ఫలితాల్లో జనసేన పార్టీ 100 శాతం స్ట్రైక్ రేటుతో పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలు, 2 లోక్ సభ స్థానాల్లో ఘన విజయం సాధించింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఈ ఎన్నికల్లో 164 అసెంబ్లీ స్థానాలతోపాటు 21 ఎంపీ సీట్లను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కూటమి విజయంలో పవన్ కల్యాణ్ కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో నాగబాబు కూడా పాల్గొన్నారు.



# రిజర్వేషన్ల రద్దు పేరుతో దుష్ప్రచారం

## కాంగ్రెస్ తప్పుడు ప్రచారంతోనే దెబ్బతిన్నాం

## తెలంగాణ ప్రజల గండెచప్పుడుగా ఉంటాం

## భవిష్యత్‌లో తెలంగాణలో మరింత సత్తా చాటుతాం

## ఎపిలో కూటమి గెలుపుతో మంచి రోజులు వచ్చాయి

## బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,**

భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని.. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో 47 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అత్యధిక ఓట్లు వచ్చాయి. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పోటీ చేయలేదు.. ఎంఐఎం పోటీ చేసింది. లోపాలు సరిదిద్దుకుని భవిష్యత్తులో రాష్ట్రంలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. 6 నెలల్లోనే కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు. భాజపాకు తెలంగాణ ప్రజలు 35 శాతానికిపైగా ఓట్లు వేశారు. మాపై విశ్వాసం ఉంచి.. అధిక స్థానాల్లో గెలిపించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క శాతం ఓటింగ్ మాత్రమే పెరిగింది. తెలంగాణలో చాలా చోట్ల భారాసకు డిపాజిట్లు రాలేదు. రాష్ట్ర ప్రజలు కాషాయ పార్టీకి అండగా నిలబడ్డారు. గతంలో రేవంత్‌రెడ్డి గెలిచిన మల్కాజిగిరిలో కూడా మేం గెలిచాం. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, సిద్దిపేట ఉన్న మెదక్‌లో విజయం సాధించాం. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారో భాజపా ప్రశ్నిస్తుంది. అమిత్‌షాపై తప్పుడు కేసు పెట్టారు. హస్తం పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తాం. ఏపీలో అద్భుతమైన మెజార్టీతో ఎన్డీయే అధికారంలోకి వచ్చింది. అక్కడి ప్రజలకు కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా సమిష్టిగా పనిచేస్తామని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అయిపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాదు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ఆరు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అక్రమంగా డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను ఇంకా నెరవేర్చడం లేదని గుర్తు చేశారు. ఫ్రీ ఆర్టీసీ బస్సు హామీ తప్ప ఏదీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ పోటీ చేసి బీజేపీని ఓడించాలని చూసిందని కిషన్ రెడ్డిఅన్నారు. కానీ వారు అనుకున్నది జరగలేదని వెల్లడించారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా బీజేపీ అత్యధికంగా ఎనిమిది స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లకు బలమైన ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించింది. ≈ాష్ట్రంలో బీజేపీ తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయ్యి సమస్యల గురించి నిలదీస్తామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు ఇటివల ఏపీలో చంద్రబాబు నాయుడు, పురంధేశ్వరి, పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి బ్రహ్మాండమైన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఏపీ ప్రజలకు మంచి రోజులు రానున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# స్టాక్ మార్కెట్‌లో భారీ స్కామ్

## జెపిసితో విచారణ జరిపించాలి

## కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ డిమాండ్

**న్యూఢిల్లీ,**

స్టాక్ మార్కెట్ల స్కాంపై జేపీసీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. జూన్ 3న స్టాక్ మార్కెట్లు స్టాక్ మార్కెట్లు పెరుగుతాయని హోంమంత్రి చెప్పారని.. ఈ విషయం ఆయనకు ఎలా తెలుసని ప్రశ్నించారు. ఇది స్టాక్ మార్కెట్లో అత్యంత పెద్ద స్కాం అన్నారు. స్టాక్ మార్కెట్ల విషయంపై మొదటిసారిగా ప్రధాని మోదీ మాట్లాడారన్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా తమ విధులను దుర్వినియోగం చేశారన్నారు. జూన్ 3 పెరిగిన స్టాక్ మార్కెట్లు.. జూన్ 4న పడిపోయాయన్నారు. ఎన్నికల అనంతరం మీడియా తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఇచ్చే విషయంలో మోదీ ప్రమేయం ఉందని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. 20 కోట్ల మంది భారతీయులు స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్ట్ చేశారన్న ఆయన... మోసాలపై జెపిసి విచారణ జరగాలని అన్నారు. ఫారెన్ ఇన్వెస్టర్లకు .. ఎగ్జిట్‌పోల్స్‌కు ఏమైనా సంబంధం ఉందా.. ఎగ్జిట్ పోల్స్ చేసిన వారికి బీజేపీతో సంబంధం ఉందా.. స్కాక్ మార్కెట్ల పడిపోవడంతో ఇన్వెస్టర్లు 30 లక్షల కోట్లు నష్టపోయారన్నారు. బీజేపీ ఇంటర్నల్ సర్వేలో 220 సీట్లు వస్తాయని ముందే వారికి తెలుసన్నారు. ఎన్నికల తరువాత షేర్లు పెరుగుతాయని ప్రధానిమోదీ, హోం మంత్రి అమిత్ షా పదే పదే ఎందుకు చెప్పాల్సి వచ్చిందని రాహుల్ ప్రశ్నించారు.

# బీహార్ తరహాలో టిడిపి దాడులు

## గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన వైకాపా

## దాడుల వీడడియాలె గవర్నర్ చూశారన్న పేర్ని నాని

**అమరావతి,**

ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక టీడీపీ నేతలు బీహార్ తరహా హింసా రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ నేత పేర్ని నాని తీవ్రంగా మండిపడ్డారు. వైసీపీ నేతలు గురువారం సాయంత్రం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఈ దాడుల గురించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన అనంతరం వైసీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. టీడీపీ గుండాలు వైసీపీ నేతల ఇళ్లపై దాడులు చేస్తున్నారని పేర్ని నాని పేర్కొన్నారు. హింస కోసమే అధికారంలోకి వచ్చినట్టు టీడీపీ నేతల ప్రవర్తన ఉందన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. జరుగుతున్న హింసకు సంబంధించి వీడియోలు చూసి గవర్నర్ ఆశ్చర్యపోయారన్నారు. డీజీపీని పిలిపించి విచారణ చేస్తానని గవర్నర్ చెప్పారని పేర్ని నాని పేర్కొన్నారు. ఈ దాడులను సీరియస్‌గా తీసుకుని చర్యలు తీసుకుంటానని గవర్నర్ చెప్పారన్నారు. ఈ తరహా సంస్కృతి కొనసాగితే ఎల్లకాలం టీడీపీయే అధికారంలో ఉండదని గుర్తుంచుకోవాలని అన్నారు. కూటమి నేతల ఒత్తిడి మేరకు పోలీసులు చోద్యం చూస్తున్నారన్నారు. ఈ దాడులను నిలువరించడానికి 26 జిల్లాలో జగన్ కమిటీలు ఏర్పాటు చేశారని.. 26 జిల్లాల్లోని లీగల్ టీంలను యాక్టివేట్ చేశారని.. న్యాయ పోరాటం చేస్తామని పేర్ని నాని వెల్లడించారు. కార్యకర్తలకు, నేతలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ఎక్కడైనా దాడులు జరిగితే కమిటీ వాళ్ళకి అండగా ఉంటుందన్నారు. టీడీపీ చేసే హింసను ప్రజలకు తెలియజేస్తామన్నారు. వైఎస్ఆర్సీపీ కార్యకర్తలకు కాపాడుకోడానికి మేము తిరుగుబాటు చెయ్యాల్సి వస్తుందని పేర్ని నాని హెచ్చరించారు.

# ఎపిలో సలహాదారులను తొలగిస్తూ ఉత్తర్వులు

## మంత్రలు పేషీల్లో ఫైళ్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

**అమరావతి,**

రాష్ట్రంలోని సలహాదారులను అందర్నీ ఏపీ ప్రభుత్వం తొలగించింది. మొత్తంగా 40 మంది సలహాదారులను తొలగిస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 4వ తేదీ నుంచి తొలగింపు ఉత్తర్వుల్లో జీఏడీ వెల్లడించింది. అంటే ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచే ఈ తొలగింపు ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. ఇదిలా ఉండగా.. బుధవారం సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు 20 మంది సలహాదారులు తమ పదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. చేయని వారిని తాజాగా ప్రభుత్వం తొలగించింది. మరోవైపు మంత్రుల పేషీల్లోని సిబ్బందిని జీఏడీ మాతృ శాఖలకు పంపింది. ఈ నెల 11వ తేదీలోగా ఆయా మంత్రుల పీఏ, పీఎస్, ఏపీఎస్‌లను వారి వారి మాతృ శాఖల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు జీఏడీ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులిచ్చారు. మంత్రుల పేషీల్లోని ఫైళ్లు, రికార్డులను, డాక్యుమెంట్లను సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు అందచేయాలని ఆదేశించారు. ఫర్నిచర్, కంప్యూటర్, స్టేషనరీల జాబితాను అక్నాలెడ్జ్ చేసి ఇవ్వాలని.. నో డ్యూస్ సర్టిఫికెట్లు తీసుకోవాలని.. మంత్రుల నివాసాల్లో ఉన్న ఫర్నిచర్‌ను కూడా అక్నాలెడ్జ్ చేసివ్వాలని ఉత్తర్వులు [illegible] చేసింది. మంత్రుల నివాసాల్లో ఉన్న ఫైళ్లను కూడా సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు అందచేయాలని ఆదేశించింది.

# టిటిడి బోర్డు ఛైర్మన్ పదవి అంటూ ప్రచారం

## ఫేక్ వార్తలను నమ్మొద్దన్న నాగబాబు



**హైదరాబాద్,**

టిటిడి ఛైర్మన్ పదవి అంటూ వస్తున్న తప్పుడు వార్తల ప్రచారాలను నమ్మవద్దని జనసేనాని పవన్‌కల్యాణ్ సోదరుడు నాగబాబు స్పష్టం చేశారు. ఫేక్ వార్తల ప్రచారాలను నమ్మవద్దన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి, జనసేన విజయానికి సినీ నటుడు, పవన్‌కల్యాణ్ సోదరుడు నాగబాబు తీవ్రంగా శ్రమించారు. ముఖ్యంగా పిఠాపురంలో పవన్ విజయానికి అహర్నిశలు శ్రమించారు. ఈ నేపథ్యంలో నాగబాబు తిరుమల, తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ పదవిని చేపట్టబోతున్నారంటూ సామాజిక మాధ్యమాల వేదికగా వార్తలు వైరల్ అయ్యాయి. గురువారం ఉదయం నుంచి ఈ వార్త ట్రెండింగ్‌లో ఉంది. ఈ విషయంపై నాగబాబు ఎక్స్ వేదికగా స్పందిస్తూ పోస్ట్ పెట్టారు. అంతేకాదు, తన భవిష్యత్ కార్యాచరణనూ వెల్లడించారు. 'దయచేసి అసత్య వార్తలను ఎవరూ నమ్మకండి. పార్టీ అధికారిక, నా సోషల్‌మీడియా ఖాతాల ద్వారా పోస్ట్ అయ్యే సమాచారాన్ని మాత్రమే విశ్వసించండి. దయచేసి ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేయకండి' అని పేర్కొన్నారు. చిరంజీవి ఇంటికి పవన్‌కల్యాణ్ వచ్చిన సందర్భంగా జరిగిన సెలబ్రేషన్స్‌లోనూ నాగబాబు కుటుంబం పాల్గొంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కల్యాణ్‌బాబు విజయం సాధించిన సందర్భంగా కుటుంబసభ్యులంతా కలిసి గెట్ టు గెదర్‌లా చిన్న పార్టీ చేసుకున్నామన్నారు. మెగా ఫ్యామిలీ అంతా ఈ వేడుకకు వచ్చినట్లు చెప్పారు. ఏ పరిస్థితుల్లోనైనా తమ కుటుంబం పవన్‌కు అండగా ఉంటుందన్నారు. పార్టీకి సేవ చేయడం తప్ప పదవులపై తనకు ఆలోచన లేదన్నారు. జనసేనను ఇంకా ఉన్నతస్థానాలకు ఎలా తీసుకెళ్లాలా? అన్న ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అలాగే క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం పైనా దృష్టి పెడతామని స్పష్టం చేశారు.

# కెసిఆర్‌ను కలసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**సిద్దిపేట,**

ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పలువురు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



ప్రజా గొంతుక ప్రతినిధి/వరంగల్:

వరంగల్ లోక్ సభ ఎన్నికలలో ఘన విజయం సాధించిన తర్వాత మొదటి సారిగా భద్రకాళి అమ్మవారిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండే విధంగా భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని,అలాగే వరంగల్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన తోడ్పాటును అందించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎంపీ కావ్య తెలిపారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హెడ్మాస్టర్ వినతి



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బడి బాట కార్యక్రమంలో భాగంగా సూరిపల్లి హైస్కూల్లో గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు బత్తుల పరమేశ్వర్ , అధ్యక్షతన మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మహమ్మద్ రజియా, ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ మాట్లాడుతూ గ్రామ మహిళ సమైక్య అధ్యక్షులు తమ తమ గ్రూపులోని మహిళ మణులకు మీటింగ్ ఏర్పాటు చేసుకొని గ్రూప్ సభ్యులందరి మీయొక్క పిల్లలందరినీ మరియు గ్రామంలో బడికి వెళ్లే పిల్లలందరినీ సూరిపల్లి హైస్కూల్లో చేర్పించే విధంగా అందరితో మాట్లాడవలసిందిగా కమిటీ సభ్యుల కోరారు అదేవిధంగా ఉపాధ్యాయ బృందాన్ని వివిధ గ్రూపులుగా ఏర్పాటు చేసి తండాలకు చుట్టుపక్కల గ్రామాలకు బడిబాటలో వెళ్లి అత్యధిక సంఖ్యలో విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించవలసిందిగా హెడ్మాస్టర్ సూచించారు ఈ సమావేశంలో సూరిపల్లి గ్రామ, ఎంపీటీసీ మాదాటి శారద శ్రీనివాసు, సూరిపల్లి పిఎస్ హెడ్మాస్టర్ భోజ్య నాయక్ , మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ,చైర్మన్లు మహమ్మద్ రజియా, బత్తిని శశిరేఖ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఇప్పబద్ద సేకరణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

ఆదివాసీలకు పోడు వ్యవసాయం,అటవీ ఉత్పత్తుల సేకరణ ద్వారానే ప్రధానంగా ఆదాయం వస్తుంది.అందుకే మారుమూల గ్రామాల ఆదివాసీలు వివిధ సీజన్లలో అడవిలో పండే పండ్లు,పుట్టతేనే,జిగురు వంటి ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకొని వచ్చే సొమ్ముతో తమ జీవితాన్ని గడుపుతారు.భద్రాచలం ఏజెన్సీలో జనవరి నెల నుండి మార్చి నెల వరకూ విప్ప పూలు సేకరించిన ఆదివాసీలు ఆ తర్వాత తునికాకు సేకరించడం మొదలుపెట్టారు.తునికాకు సేకరణ కూడా తుది దశకు చేరడంతో ఇప్పుడు విప్ప బద్దల సేకరణలో నిమగ్నమయ్యారు.విప్ప కాయలను సేకరించి వాటిని ఎండబెట్టి పగులగొట్టగా వచ్చిన విప్ప బద్దలను కొంత భాగం అమ్ముకొని మరికొంత భాగం గానుగ ఆడించి నూనెను సంవత్సరం పాటు వంటలలో వినియోగిస్తారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

-రైతులు అన్ని రకాల పంటలు సాగు చేసుకోవాలి జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజాగొంతుక న్యూస్ :



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో వానాకాలం పంటల సాగులో ముందస్తు ప్రణాళిక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఆర్ ఏ ఆర్ఎస్ నుండి వాతావరణం లోని మార్పులు వర్షం ఎప్పుడు వస్తుందో గమనించి రైతులకు ముందస్తు సమాచారాన్ని తెలియజేస్తున్నామని అన్నారు ప్రతి రైతు వారి పొలంలోని మట్టి పరీక్షలు చేయించుకొని దానికి అనుగుణంగానే ఎరువులు వాడుకోవాలని సూచించారు, చీడపీడల యాజమాన్య పద్ధతుల గూర్చి వివరించారు, వివిధ పంటలలో ముందస్తు అంచనా ధరల సమాచారంని, కూరగాయ సాగులో మెలకువల గూర్చి తెలిపారు,వానకాలం యాసంగిలో ఏ రకమైన వరి విత్తనాలు విత్తుకోవాలో శాస్త్రవేత్త వివరించారు వరి మొక్కజొన్న పసుపు కంది పత్తి లాంటి పంటల్లో యాజమాన్య పద్ధతుల గూర్చి వివరించారు జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఒక్క వరి పంట పైన ఆధారపడకుండా అన్ని రకాల పంటలు పండించాలని చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, పామాయిల్ లాంటి పంటలు వేసుకోవాలని అన్నారు,దత్తత గ్రామ రైతులు శాస్త్రవేత్తల సలహాలు సూచనలతో పంటలు సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది ఇతర గ్రామాల వారికి ఆదర్శంగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో దత్తత గ్రామ ఇన్చార్జ్ డాక్టర్ డి ఏ రజినీ దేవి, శాస్త్రవేత్తల బృందం, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు అత్తినేని శంకర్, సంఘం డైరెక్టర్లు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీ ని అరికట్టాలి

- ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యని అందించాలి
- ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



ప్రైవేట్ విద్యా సంస్థల నిలువు దోపిడీ ని అరికట్టడం తో పాటు,విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యని అందించాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు.ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని,ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.జిల్లాలో అనుమతులు లేకుండా కొన్ని ప్రవేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్ చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని,ఫీజులకు హద్దులు లేకుండా మితిమీరి పెంచుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం వేస్తున్నారని అన్నారు.విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని,మండల విద్యాశాఖ అధికారుల పర్మిషన్ లేకుండా పాఠశాలలు నడుపుతూ ఎల్.కె.జి విద్యార్థులకే 20 వేల పైన ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దండుకుంటున్నా,అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫామ్,నోట్ బుక్స్ అమ్మకాలను నిషేధించాలని,గుర్తింపు లేని పాఠశాలలతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దాసగాని సుమ,జిల్లా సహాయ కార్యదర్శి యకన్న రాథోడ్,నాయకులు సంజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డ

-భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్

భువనగిరి జూన్ 6 ప్రజా గొంతుక. ప్రతినిధి



పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని రెండు లక్షల 25 వేల మెజార్టీతో గెలిపించిన భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ అన్న గెలుపును తన భుజాల మీద వేసుకున్న టువంటి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ముఖ్యంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో బూత్ స్థాయిలో గడపగడపకు తిరిగి ప్రచారం చేసినటువంటి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు, జిల్లా కమిటీ సభ్యులకు అసెంబ్లీ అధ్యక్షులకు, అసెంబ్లీ కమిటీ సభ్యులకు, మండల అధ్యక్షులకు, కార్యకర్తలకు... ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.. రాబోయే రోజుల్లో మన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి జరుగుతుందని ఈ ప్రజా ప్రభుత్వ పాలనలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు అందరికీ సంక్షేమ పథకాలను అందుతాయని విద్యార్థులకు నిరుద్యోగులకు రైతులకు మహిళల అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రభుత్వ నడుస్తుందని తెలియజేశారు..

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు వైరాపట్టణానికి చెందిన కూరగాయల అన్నపూర్ణ సన్స్ గారాల పట్టి భారతి పుట్టినరోజు సందర్భంగా వారి నాయనమ్మ తాతయ్య శ్రీనివాస రావు - అన్నపూర్ణ వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అల్పాహారం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది

ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి అల్పాహారం అందజేసిన శ్రీనివాసరావు అన్నపూర్ణ దంపతులకి ప్రత్యేక ధన్యవాదాలు భారతి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వారి శ్రేయోభిలాషులు తెల్లం రమేష్- శైలజ దంపతులు ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులు తాళ లేక మహిళ ఆత్మహత్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



వరకట్న వేధింపులు తాళ లేక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఏన్కూరు ఎస్సీ కాలనీకి చెందిన పూనెం విజయ (23) మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.పోలీసుల కథనం ప్రకారం ఏన్కూరు ఎస్సీ కాలనీకి చెందిన చిలుకూరి అఖిల్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం,వేములవాడ గ్రామానికి చెందిన పూనెం విజయతో ఏడాది క్రితం ప్రేమ వివాహం జరిగింది. కొన్ని నెలల నుండి తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి.అత్త శిరోమణి, భర్త అఖిల్, ఆడబిడ్డ కీర్తన తరచూ వేధిస్తున్నారని, కట్నం డబ్బులు తీసుకుని వస్తేనే ఇంటికి రావాలని వేధించడం వల్ల అవి భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది.

తన బిడ్డను భర్త, అత్త, ఆడబిడ్డ కలిసి చంపారని మృతురాలి తల్లి సమ్మక్క ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బాదావత్ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అడవి నుండి తప్పిపోయి గ్రామానికి వచ్చిన చుక్కల దుప్పి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-


అమ్రాబాద్ మండలం అమ్రాబాద్ రిజర్వ్ టైగర్ అటవీ ప్రాంతంలోని వన్యప్రాణి అయిన చుక్కల దుప్పి గురువారం ఉదయం అదుపుతప్పి అడవి నుండి మండలంలోని బి కే తిరుమలాపూర్ గ్రామంలోని ఒక ఇంటిలోకి దుప్పి చొరబడింది.గ్రామస్తులు ఆ ఇంటిలోనే దుప్పిని బంధించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని అటవీ క్షేత్ర అధికారి ఆదిత్య ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధికు ద్వారా తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాకు సమాచారం అందిన వెంటనే మా రిస్క్యూటివ్ తిరుమలాపూర్ గ్రామానికి చేరుకొని చుక్కల దుప్పిని బంధించి తదుపరి వెటర్నరీ అధికారిచే చికిత్స అందించి అనంతరం రికవరీ వాహనంలో దానిని తీసుకెళ్లి తిరిగి అడవిలో వదిలేసామన్నారు. గ్రామస్తులు అడవిలో నుంచి వచ్చిన వన్యప్రాణి కి ఎలాంటి హాని తలపెట్టకుండా సమాచారం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మంచి మనసున్న ఆత్మీయ సోదరుడు



ప్రజా గొంతుక ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా మున్సిపాలిటీ//

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ లోని అక్షర కిరణం" ఆత్మీయ కుటుంబ సభ్యులు..పూజిత మెడికల్ స్టోర్"యజమాని" మా ఆశ్రమం పిల్లలకు.. ఫ్రీగావైద్యం అందిస్తున్న డాక్టర్ కృష్ణా రెడ్డి యొక్క కుమార్తె "పూజిత" పుట్టిన రోజు సందర్భంగా అక్షర కిరణం" మానసిక వికలాంగుల ఆనంద నిలయం. లోని పిల్లలకు "అన్నదానం" చేశారు.. పూజిత మీకు "అక్షర కిరణం" తరుపున జన్మదిన శుభాకాంక్షలు.. ఈలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆయురారోగ్యాలతో.. వర్ధిల్లాలని.కోరుకుంటూ.. సదా మీ సేవలో మీ మేదరి పరంద కిరణ్ కుమార్



## బిర్లా ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

ప్రజా గొంతుక/భువనగిరి జూన్ 6 ప్రతినిధి :

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య జన్మదినం సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా జిల్లా నాయకులు డా.కోట రాంబాబు జన్మదిన వేడుకలు



**శుభాకాంక్షలు తెలియజేసిన 5 మండలాల నాయకులు మరియు ప్రముఖులు.**

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణ ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు జన్మదిన వేడుకలను మధిర లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు కేకు కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. విచ్చేసిన మధిర నియోజకవర్గ 5 మండలాల ముఖ్య నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు డా.కోట రాంబాబు కు శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ తినిపించారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయంగా అత్యున్నత స్థాయిలో డా.కోట రాంబాబు ఉండలాని వారందరు కోరారు.

## సేవ దృక్పథంలో వాస్విక్ ఫౌండేషన్



**పుట్టినరోజు సందర్భంగా (జ్యూస్)పండ్ల రసాలు పంపిణీ**

ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రములో వాస్విక్ ఫౌండేషన్ వారిచేత ఏర్పాటు చేసిన చలివేంద్రము వద్ద ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ కూతురు చిరంజీవి మహతి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పండ్ల రసాలను (జ్యూస్) పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆముదాల భూపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి,నూకల నర్సి రెడ్డి,వడ్డేపల్లి మల్లారెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, రాజ నర్సయ్య, గంధమల్ల నరేందర్,జంగిటి సిద్దులు,షబ్బీర్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉన్నత విద్య అందించడమే లక్ష్యం..






**కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు**

**ఆలింపూర్ లో బడిబాట ర్యాలీ**

**పాల్గొన్న ఎంపిటిసి ఎండి మసూద్**

ప్రజా గొంతుక/ ప్రతినిధి బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండలం ,ఆలింపూర్ గ్రామంలో బడిబాట ను ప్రధానోపాధ్యాయులు యాదయ్య తో కలిసి ఎంపిటిసి మహమ్మద్ మసూద్ ప్రారంభించారు. బడిబాట ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో పాఠశాలలను బలోపేతం చేస్తు అన్ని వసతులు కల్పిస్తుందని ,అందుకే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించాలని ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ అన్నారు. తదనంతరం బడిబాట ర్యాలీని ప్రారంభించి విద్యార్తుల తల్లిదండ్రులను కలసి పాఠశాలలో చేర్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు .అనంతరం శ్రమదానం చేసి పాఠశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోటి, బాలకృష్ణ, రమణి ,నరసమ్మ, మమత, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, అంగన్వాడి టీచర్లు వినోద,రమ, విజయ, వివో అధ్యక్షురాలు విజయలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణంలో తెలంగాణ గురుకుల పాఠశాలలో 2023,2024 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించినటువంటి విద్యార్ధిని బొమ్మిడి హర్షితారెడ్డి కి 10/10 జిపిఎ సాధించినందుకు,చౌటుప్పల్ టాపర్ గా నిలిచినందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆశా స్కాలర్ షిప్)వారు పెట్టినటువంటి పరీక్షలో టాపర్ గా నిలిచినందుకు ఉన్నత చదువులకోసం ఇరవై వేల రూపాయలు స్కాలర్ షిప్ రూపంలో నగదు ఇవ్వడం జరిగినది.మున్ముందు ఉన్నత చదువుల కోసం ఇంకా ప్రోత్సాహకం అందిస్తామని తెలిపారు.అదేవిధంగా గురుకుల పాఠశాలలో మంచిపలితాలు సాదిస్తునందుకు పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ కు అభినందనలు తెలిపారు.ప్రతిభగల విద్యార్దులకు ప్రోత్సహించి వారికి సహకరిస్టునందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి కూడా కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

## ప్రైవేట్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్స్ మరియు బుక్ స్టాల్ లో జరిగే అక్రమాలపై ఎన్ ఎస్ యు ఐ ఫిర్యాదు

ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

ప్రైవేట్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్స్ మరియు బుక్ స్టాల్ లో జరిగే అక్రమాల గురించి గురువారం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఎన్ఎస్ యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ హుజురాబాద్ లో ఎమ్మార్వో మరియు ఎంఈఓలను కలిసి హుజురాబాద్ లో జరిగే బుక్స్ స్టాల్ ల దోపిడీ మరియు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో పుస్తకాలు మరియు దుస్తువులలో యాజమాన్యాల దోపిడీ గురించి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. హుజురాబాద్ లోని ప్రైవేట్ విద్యాసంస్థలు మరియు బుక్ స్టాళ్లు గుమ్మిగుడి కమిషన్ దందా నడుపుతూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను మా వద్దనే బుక్స్ కొనుగోలు చేయాలని, వారు నిర్దేశించిన రేటులకే కొనుగోలు చేయాలని కండిషన్లు పెడుతున్నారన్నారు. గవర్నమెంట్ నిర్దేశించిన రేట్ల కంటే ఎక్కువకు అమ్ముతూ జిఎస్టి బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వానికి వచ్చే లాభాలను గండికొడుతూ అటు ప్రభుత్వంని ఇటు నిరుపేద పిల్లల తల్లిదండ్రులను మోసం చేస్తూ వారి గల్లా పెట్టెలను నింపుకుంటున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. తక్షణమే ఈ కమిషన్ దందాలని ఆపాలని లేనియెడల ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడం జరిగిందన్నారు. మేము చేసే నిరసన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత



అధికారులే వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్ తో పాటు కరీంనగర్ జిల్లా కార్యదర్శి అభిలాష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జేఏసి మండల అధ్యక్షుడిగా కొట్టే శేషు

**నియామకం పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్**

ప్రజాగొంతుక జూన్ 6 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి:



మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాదిగ జేఏసీ ములకలపల్లి మండల అధ్యక్షుడిగా నియమించిన మాదిగ జేఏసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్.ఈ సందర్భంగా కొట్టే శేషు కు నియమక పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి గద్దల రమేష్ మాట్లాడుతూ డా,పిడమర్తి రవి ఆదేశానుసారంగా మాదిగ జేఏసీ నూతన కార్యవర్గాన్ని గురువారం పాల్వంచ పట్టణంలోని కొట్టే శేషు ను నియమించినట్లు తెలిపారు.మాదిగ జేఏసి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని,క్రమశిక్షణ కలిగిన మంచి కార్యకర్తగా అందరినీ కలుపుకొని పోవాలని కొట్టే శేషు కు జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ సూచించినారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,మధు,ప్రవీణ్ మరియు జోషి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పర్యవరణాన్ని కాపాడాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని పైలాన్ పార్క్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు మరియు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ మొక్కలు నాటారు .ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని, పర్యావరణ హితమైన అలవాట్లను నిత్యజీవితంలో అలవాటు చేసుకోవాలని చైర్మన్ చెపూ్త పార్క్ లోని సందర్శకులచే మరియు మున్సిపల్ కౌన్సిలర్లు చే పర్యావరణ ప్రతిజ్ఞ ను చేయించారు.అలాగే పార్కు తిరుగుతూ వచ్చిన సందర్శకులతో మాట్లాడుతూ పార్కు యొక్క ఉపయోగాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు కొరగొని లింగస్వామి,బాబా షరీఫ్ నాయకులు కామిశెట్టి భాస్కర్ బొడిగ బాలకృష్ణ వార్డు ప్రముఖులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఉన్నత విద్య అందిస్తున్న విద్యాసంస్థ సెయింట్ జోసెఫ్ పాఠశాల



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) జూన్ 6/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం , ధన్బాద్ గ్రామపంచాయతీలోని కార్మిక ప్రాంతంలో తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను ఈ ప్రాంతంలోని ప్రజలకు అందిస్తున్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్ అని సిపిఐ పార్టీ రుద్రంపూర్ శాఖ సెక్రెటరీ తోటరాజు అన్నారు గురువారం ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో నూర్ శాతం ఉత్తీర్ణ సాధించేందుకు కృషిచేసిన ప్రిన్సిపల్ రాజశేఖర్ రెడ్డిని అభినందించి పుష్పగుచ్చాను అందజేశారు, ఈ ప్రాంతంలోని అనేకమంది ఈ పాఠశాలలోనే చదివి ఉన్నత స్థానాల్లో ఉండడమే కాకుండా దేశ విదేశాల్లో కూడా రాణిస్తున్నారని పాఠశాల యాజమాన్యం పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని ఆయన అన్నారు, ప్రభుత్వం షెడ్యూల్ కులాల విద్యార్థులకు అందిస్తున్న బెస్ట్ అవైలబుల్ ద్వారా షెడ్యూల్ కులాల విద్యార్థులకు ఉచిత శిక్షణను కూడా ఈ పాఠశాలలో అందిస్తున్నారని ప్రస్తుతం బెస్ట్ అవైలబుల్ స్కీం నడుస్తున్న నేపథ్యంలో ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. జూన్ 7వ తేదీ లోపు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో చిట్టి సంపత్ కుమార్, ఆముదాల అనిల్, మొహమ్మద్ మునవర్,అజార్ తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అందించాలి



ప్రజా గొంతుక అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధినిధి

ములకలపల్లి మండల కేంద్రంలో విత్తనాలు సరఫరా చేసే షాపులను వ్యవసాయ శాఖ అధికారినీ కరుణామయి,టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ రాజ్ కుమార్ తనిఖీ చేయటం జరిగింది.విత్తనాలను విక్రయించే సమయములో డీలర్లు అందరూ సరైన బిల్లు రైతులకు ఇవ్వవలసిందిగా మరియు నాణ్యమైన సర్టిఫైడ్ చేయబడ్డ విత్తనాలను మాత్రమే విక్రయించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగింది.రైతులందరూ లైసెన్సు పొందిన షాపుల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఉన్న బిల్లును పొంది పంట కాలం పూర్తి అయ్యే వరకు ఆ రసీదు ను రైతుల వద్ద భద్రపరుచుకోవాలని సూచించడం జరిగింది.

## వేసవి శిక్షణా శిభిరంలో విద్యార్థుల కు పండ్లు, గుడ్లు పంపిణీ



వలిగొండ జూన్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో విద్యార్థులకు వేసవి కాల శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పాత్రికేయుడు బొడిగె మధు బాబు సౌజన్యంతో గురువారం విద్యార్థులకు పండ్లు,గుడ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ మాట్లాడుతూ పాత్రికేయ మిత్రులు ముందుకు వచ్చి విద్యార్థులకు పండ్లు, గుడ్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులు వేసవికాలం శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పోలేపాక బిక్షపతి,,మైసోళ్ల శ్రీకాంత్, దయ్యాల వెంకటేష్, పల్లెర్ల నరేష్, పోలే పాక శ్రీను, సందీప్, పోలేపాక సాయి కుమార్, మత్స్యగిరి, రజిని, సాయి,రాకేష్, పాఠశాల ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటంబానికి ఆర్థిక సాయం

### డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి రెడ్డి, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం బండ వెలికిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి మొగులయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి తలో 5000 వేలు చొప్పున మొత్తం 10,000 వేలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మృతుని కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ నుండి అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పి ఓదార్చడంతో పాటు మన స్థానిక పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,రాములు,వర్కింగ్ ప్రసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,నరసింహులు,చిన్నయ్య,డప్పు శ్రీనివాస్,మైపాల్ రెడ్డి,ప్రభాకర్,దొమ్మ వెంకట్,వెంకటయ్య, రామచంద్రయ్య ఎల్లయ్య,నరసింహులు, వినోద్ నర్సింలు,వెంకటయ్య, ఎల్లయ్య, వెంకటయ్య,లక్ష్మయ్య, వెంకటయ్య,పెద్ద నరసింహులు మొగులయ్య,తదితరులు ఉన్నారు.

## కౌశిక్ రెడ్డి బాధితులు ఉన్నారు తప్ప..

# ప్రణవ్ బాబు బాధితులు లేరు !

-ఎమోషనల్ బ్లాక్ మెయిల్ ద్వారానే ఎమ్మెల్యేగా గెలిచాడు..

-రాముని పేరు చెప్పుకొని బిజెపి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచింది

-పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి

**ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయి ఉండి వీణవంక సర్పంచ్ లా వ్యవహరిస్తున్నాడని పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం హుజరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నాయకులతో కలిసి మాట్లాడారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వగ్రామం వీణవంకలో బిఆర్ఎస్ ఎక్కువ ఓట్లు వచ్చాయని, సింగపూర్ లో ప్రణవ్ కు తక్కువ వచ్చాయని సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సిగ్గుచేటు అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు వచ్చిన ఓట్లు కూడా బీఆర్ఎస్ పార్టీకి రాకపోవడం చూస్తేనే హుజురాబాద్ ఎమ్మెల్యే మీద ప్రజలకు నమ్మకం, విశ్వాసం పోయిన విషయం అందరికీ అర్థమవు తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి గెలిచారే తప్ప వేరేది కాదన్నారు. దేశంలో నరేంద్ర మోడీ కూడా రాముని పేరును అడ్డం పెట్టుకొని ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. రాముడు గుడి కట్టిన రాష్ట్రంలోనే బిజెపికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. 400కు పైగా సీట్లు వస్తాయని చెప్పుకున్న బిజెపి పార్టీ అధికారం కోసం ప్రస్తుతం ప్రాంతీయ పార్టీల సహకారం కోరుతుందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతో దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం వచ్చిందని, గతంతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో బలపడిందన్నారు. కరీంనగర్ పార్లమెంటులో కూడా బండి సంజయ్ ని చూసి ఎవరు ఓటు వేయలేదని నరేంద్ర మోడీ రాజకీయంతోనే సంజయ్ గెలిచారన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని అన్నారు. ప్రణవ్ బాబు ఎంత సౌమ్యుడు హుజురాబాద్ ప్రజలందరికీ తెలుసుఅన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి బాధితులు ఉన్నారు తప్పా

ప్రణవ్ బాధితులు ఎవరూ లేరన్నారు. హుజురాబాద్ లో

బిజెపి, బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఎక్కువ పట్టు ఉందని, కాంగ్రెస్ పార్టీ




తర్వాతే ఈ రెండు పార్టీలు ఉంటాయన్నారు. హుజురాబాద్ నియోజకవర్గములో మొత్తం బీ.ఆర్.ఎస్ ప్రజా ప్రతినిధులు ఎక్కువగా ఉన్నప్పటికీ 47 వేల ఓట్లు సాధించడం గొప్పేమి కాదన్నారు. వీణవంకలో 500 ఓట్లు వచ్చింది కూడా కౌశిక్ రెడ్డి ని చూసి కాదని మాజీ సీఎం కేసీఆర్ ,కేటీఆర్, వీణవంకలో బస చేసి మీటింగ్ పెట్టడం వల్లే సాధ్యమైంది అన్నారు. ఇప్పటికైనా చిల్లర పనులు మానుకొని ఓటమికి గల కారణాలను వెతుక్కుంటే మంచిదని హితువు పలికారు.మీడియా సమావేశం లోకాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు ,కొల్లూరి కిరణ్ కుమార్,వేముల పుష్పలత, సుశీల, ఎర్ర రమేష్, మహేశ్వరి,అఫ్సర్, రామరావు, సుంకరి రమేష్,కుర్ర శ్రీనివాస్, వినోద్ రెడ్డి, నరసింగం, సూర్య, అనిల్, దిక్షిత్, సతీష్ రెడ్డి, లింగారావు, సదానందంతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు జన్మదిన వేడుకలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కాలేజీ గ్రౌండ్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నా అని పిలిస్తే ఆప్యాయతతో అనురాగాలతో చిరునవ్వు చిందిస్తూ పలకరించే మంచి మనసున్న మహెూన్నత వ్యక్తి ప్రహ్లాద్ అన్నా అని కొనియాడారు.పరిగి నియోజకవర్గం లోని ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ వారి సమస్య తన సమస్యగా భావించి వెంటనే పరిష్కరించే ముఖ్య వ్యక్తి అని అన్నారు.నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ వివిధ పార్టీల యువతను తన వైపు మళ్లించుకొని పార్టీ బలపరిచిన వ్యక్తుల యొక్క గెలుపు కొరకు అహర్నిశలు శ్రమించే నాయకుడు అన్నారు.పరిగి నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఇప్పటివరకు ఉంది అంటే అది కేవలం ప్రహ్లాద్ యొక్క ఘనతనే అన్నారు.ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో కలకాలం జీవించాలని అన్నారు.గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌమ్యారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదే మహిపాల్, మాజీ ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జెమిలి సురేష్,మాజీ సర్పంచ్ జానకిరామ్ చౌహన్,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి సంగం శ్రీనివాస్,హనుమంతు,బీజేవైఎం మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ శాఖల అధ్యక్షులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన అభిమానులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్లేపల్లి రోడ్డు బాగు చేయండి సార్

### వాహనదారులకు ఇక్కట్లు



వలిగొండ జూన్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల పరిధిలోని మల్లేపల్లి నుంచి వెలువర్తికి వెళ్లే మెయిన్ రోడ్డు మీద డ్రైనేజీ వాటర్ మొత్తం రోడ్డు మీదకు రావడంతో అటుగా వెళ్లే వాహనదారులకు తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయి.రోడ్డు మొత్తం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి గుంతల మయంగా తయారయింది. దీనితో వాహనదారులకు ఇబ్బందులు కలుగుతూ అనేకసార్లు వాహనదారులు గుంటలలో పడిన దాఖలాలు ఉన్నాయి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే గుంటల మయమైన రోడ్డును తక్షణమే మరమ్మతులు చేపట్టాలని అక్కడి గ్రామ ప్రజలు వాహనదారులు కోరుతున్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 06/06

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామం లో తన శిష్యుడు అయినటువంటి దురిశెట్టి కుమారస్వామి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. కుమారస్వామి గురువు కాలేశ్వరం నర్సయ్య ప్రస్తుత శాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆ కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం అందించారు కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.

## తిరుమలయ్య గుట్ట ఆంజనేయ స్వామికి నైవేద్యం



-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా కేంద్రంలోని తిరుమలయ్య గుట్ట ఆంజనేయ స్వామికి నైవేద్యం సమర్పించిన ఎమ్మెల్యేగురువారంఅమావాస్యను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తిరుమలయ్య గుట్ట ఆంజనేయ స్వామి వారికి నైవేద్యాన్ని సమర్పించారు

పెద్దగూడెం గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి,సునీత కుటుంబం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేస్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలుచేశారు.అనంతరంతిరుమలయ్య గుట్ట పైన ఉన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టారు ప్రతి అమావాస్యకు తిరుమలయ్య గుట్ట వద్ద ఉన్న ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం, భజనలు, కోలాటాలు, బొడ్డెమ్మలు జరుగుతూ ఉంటాయని భక్తి భావాన్నిపెంపొందించుకునేందుకు గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో పెద్దగూడెం గ్రామస్తులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి.....






**– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**
**– నకిలీ విత్తనాల విక్రయంపై కఠిన చర్యలు**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు

గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, త్రాగు నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,,అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరుగకుండా, గతంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని, రేపు జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నా పత్రాలు చేరుకుంటాయని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తి స్థాయిలో మూసివేయాలని సీఎస్ సూచించారు స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలనిఆదేశించారు

వానాకాలం పంట సీజన్ ప్రారంభమవు తుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పట్టిష్ఠ చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు

రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకీలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలి విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు

రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు

రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వానా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు ఉంచాలని తెలిపారు

పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మంచి విత్తనాలు రైతులు వినియోగించాలని అన్నారు.

జిల్లాలో ముందుగా ఎక్కడ వ్యవసాయం ప్రారంభమవుతుందో, ఎక్కడ నాట్లు వేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, విత్తనాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు

నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పి.డి. యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయాలని, సదరు సమాచారాన్ని సైతం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని సీఎస్ సూచించారు వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు

వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని విజయవంతంగా సరఫరా చేయడంలో అధికారులు సఫలీకృతు లయ్యారని, ఇదే స్ఫూర్తితో రాబోయే 20 రోజులలో సైతం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని , ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు

జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటినీ సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితి గతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయక బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల స్కూలు యూనిఫామ్ కుట్టించి అందజేయాలని సీఎస్ ఆదేశించారు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజావాణి వంటి కార్యక్రమాలు నిర్వహించే సమయంలో సైతం త్రాగునీటి సరఫరాకు గ్లాసులను వినియోగిస్తున్నామని అన్నారు జిల్లాలో పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు స్టీల్ బాటిల్లు అందించామని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునేందుకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగాకిరణ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ






**ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )జూన్ 6 /**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బీజేపీ పార్టీ మరియు ఎన్ డి ఏ కూటమి మూడొవసారి లోక్ సభ ఎన్నికల్లో ఘన విజయం సాదించినందుకు ఈ రోజు సాయంకాలం బీజేపీ జిల్లా కార్యాలయం నుండి బీజేపీ జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్,బస్ స్టాండ్,సూపర్ బజార్ మీదుగా లక్ష్మీదేవి పల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ కార్యక్రమం ప్రారంభించి ఈ కార్యక్రమం అనంతరం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ మాట్లాడుతు దేశ ప్రజలు నరేంద్ర మోదీ నాయకత్వాన్ని కోరుకుందని అన్నారు .మోదీ అయితేనే మన దేశాన్ని ప్రపంచం లో అగ్రదేశం గా నిలబెట్టే సత్తా ఉన్న గొప్ప నాయకుడు అని అభివృద్ధి సంక్షేమం అంటే మోడీ అని ఈ దేశ ప్రజలు సురక్ష్యంగా సుఖంగా ఉండాలనే మరొక సారి మోడీ సర్కార్ ను ఎన్నుకున్నారు అని అన్నారు. ఇక రానున్న రోజుల్లో భారత దేశం ఒక గొప్ప ఆర్థిక అభివృద్ధి దేశంగా మారుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గొడుగు శ్రీధర్,చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరావు,సుజాత నగర్ మండల అధ్యక్షులు భూక్యా రాజేష్ ,యువమోర్చ జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ ,మైనారిటీ మోర్చ అధ్యక్షులు ఎండి సలీమ్ , విద్యాసాగర్ ,గాంధీ ,కిరణ్,సాంబ గౌడ్,వేణు ,రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల విద్యా, ఆరోగ్యం, సామాజిక విలువలపై అవగాహన, సదస్సు



**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**

ఆదివాసీల విద్య, ఆరోగ్యం, వైద్యం, సామాజిక విలువలపై అవగాహన కల్పిస్తూ గురువారం కొత్తపల్లి గ్రామంలో జనహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా వికాసం - వ్యక్తిత్వ వికాసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్య గురించి అవగాహన కల్పిస్తూ విద్య వల్ల కూర్చున్న చోటే ప్రపంచాన్ని మొత్తం చుట్టి రావచ్చుని, చదువు వల్ల ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుసుకోవచ్చుని, కావున తల్లిదండ్రులు ఏదో ఒక రకంగా కష్టపడి వారి పిల్లల కు సరైన విద్య అందించాలని కోరారు. అదేవిధంగా మూఢనమ్మకాలతో ఆరోగ్యం పాడు చేసుకోకుండా సరైన సమయంలో సరైన వైద్యం చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఇక జీవనశైలి విషయానికి వస్తే మన ఆదివాసీల జీవనశైలి, సాంస్కృతి, సాంప్రదాయాలు విభిన్నమైనవని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డపై ఉండాలని పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ముర్రం వీరభద్రం, ఎటిడిఒ పూనెంనర్సింహరావు, ,మడకం మోతీరు హెచ్.ఎమ్, కారం సర్వేశ్వరావు హెచ్.ఎమ్, పీసోడి లక్ష్మయ్య టీచర్, పాయం వెంకటరత్నం టీచర్, పి ఈ టి హరిక్రిష్ణ, రేసు ఆదినారాయణమూర్తి,కొర్సా రామచంద్రయ్య,మాజీ ఉప సర్పంచ్ తెల్లం రామకృష్ణ, కణితి ముత్తయ్య, జనహిత ఫౌండేషన్, గ్రామపటేల్ కల్లూరి ప్రసాదు, శ్రీనివాసవర్మ, అపకనాగేశ్వరావు(టీచర్)సున్నం సత్యనారాయణ(హిందీటీచర్) హరిబాబు(ఎల్ఐసి ఏజెంట్) గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు...





**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**– జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహణ**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన విద్యా బోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,, విద్యా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని వారి పిల్లలను తప్పనిసరిగా చదివించాలని, ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలలో నమోదయ్యే దిశగా బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం జూన్ 6 నుంచి జూన్ 19 వరకు నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపారు

జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని, బట్టిపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస్తూ కొత్త బోధనా పద్ధతులను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని, దీని ఫలితంగా ఇటీవలే వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 97 శాతం మేర విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలను సాధిస్తున్నామని , ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు

ప్రభుత్వ పాఠశాలల్లో రెగ్యులర్ గా ప్రతి నెల పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నా మని, విద్యార్థుల పురోగతే లక్ష్యంగా ఎప్పటి కప్పుడు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ కృషి చేయడం జరుగుతుందని అన్నారు

ప్రపంచంలోనీ అనేక దేశాలు విఫలమైన చంద్రయాన్ ప్రయోగాన్ని మన భారత శాస్త్రవేత్తలు విజయవంతం చేశారని, అటువంటి శాస్త్రవేత్తలు సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించడంతో పాటు వారికి అవసరమైన యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు

ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకునే విధంగా తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు

అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లోని విద్యార్థులతో సంభాషిస్తూ వారు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రణాళిక ప్రకారం చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి మాట్లాడుతూ,, జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు

విద్యార్థులకు ముఖ్యమైన పాఠ్యాంశాలను వివరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ కార్నర్లను ఏర్పాటు చేశామని, గ్రంథాలయంలో విద్యార్థుల కోసం మంచి కథల పుస్తకాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చాలని, అనవసరంగా ప్రైవేటు పాఠశాలల్లో చేర్చి డబ్బు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఐఐటి, నీట్ ఫలితాల్లో మంచి ప్రదర్శన కనబరుస్తున్నా రని, క్రీడా పోటీలలో సైతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అధికంగా రాణిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు

కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల అకడమిక్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్ మాట్లాడుతూ, పెద్ద బొంకూర్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, ఆట స్థలం అందుబాటులో ఉన్నాయని, మంచి నైపుణ్యం, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల బృందంచే బోధన చేస్తున్నారని, వీటిని వినియోగించుకుంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు

కార్యక్రమంలో పాల్గొన్న పెద్దబొంకూర్ జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. సుదర్శన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు, రెండు జతల స్కూల్ యూనిఫామ్స్, రుచికరమైన మధ్యాహ్న భోజనం, అనుభవం కలిగిన ఉపాధ్యాయు లచే బోధన, 6 నుంచి 10వ తరగతి లకు ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందని అన్నారు

గ్రామంలో ఇంటింటికి సర్వే నిర్వహించి ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే దిశగా అవసరమైన కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నాయని, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వ్యక్తిగతంగా వారి అభివృద్ధికి పర్యవేక్షిస్తామని, విద్యార్థులు శారీరకంగా అభివృద్ధి చెందేందుకు పాఠశాలలో క్రీడా ప్రాంగణం అందుబాటులో ఉందని, పాఠశాలల్లో అవసరమైన ప్రయోగశాల, ఐ.ఎఫ్.పి ద్వారా డిజిటల్ విద్యా బోధన అందిస్తున్నామని అన్నారు

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా చేరుతున్నవిద్యార్థులకు అడ్మిషన్ ఫారం అందజేశారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సమత, అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్, ఏపీఎం సంపత్, అంగన్వాడీ టీచర్స్ సుధా, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రాలో పవన్ కళ్యాణ్ గెలుపు ఖమ్మంలో అభిమానులు కేక్ కట్ చేసి విజయోత్సవం జరుపుకున్నారు..



ఖమ్మం జూన్ 6:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అదినేత పవన్ కళ్యాణ్ తోపాటు పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఘనవిజయం సాధించడం హర్షించదగ్గ విషయమని పవన్ కళ్యాణ్ వీరాభిమాని ఎ. మల్లికార్జున్ నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈరోజు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు పవన్ కళ్యాణ్ అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎ.మల్లికార్జున్ నాయుడు మాట్లాడుతూ. ఏ అధికారం లేనప్పుడే ప్రజలకు అనేక సేవలు అందించిన ఘనత పవన్ కళ్యాణ్ కు ఉందని కొనియాడారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలవడం తన నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఎన్నికల్లో ప్రజకు ఇచ్చిన హామీలు ఖచ్చితంగా అమలు చేస్తారని లేదంటే కాలర్ పట్టుకుని నిలదియమని స్వయానా పవన్ కళ్యాణ్ చెప్పడం తన నిబద్ధతను చాటుకున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన జనసేన సైనికులు, కార్యకర్తలు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బి.చంద్రయ్య, ఎస్. వెంకన్న, వి. శ్రీనివాస్, పి.కోటి, ఏ. శ్రీనివాస్, సురేష్, డి.శేఖర్, సదాశివం దామోదర్ రెడ్డి, మరియు పెవిలియన్ గ్రౌండ్ నందు కరాటే కోచింగ్ తీసుకుంటున్న చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలి

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**






ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల కలెక్టరేట్, నస్పూర్: జూన్ 9న జరుగనున్న గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి టి.జి.పి.ఎస్.సి. చైర్మన్ ఎం. మహేందర్‌రెడ్డి, టి.జి.పి.ఎ. రవిగుప్తా, ఇతర ఉన్నతాధికారులు, కమీషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ, విద్య, పంచాయతీ శాఖల అధికారులతో గ్రూప్-1 పరీక్ష నిర్వహణ, ఖరీఫ్ సంబంధిత విత్తనాలు, ఎరువులు, మిషన్ భగీరథ, ఏకరూప దుస్తుల తయారీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 9న ఉదయం 10.30 గం?ల నుండి మధ్యాహ్నం 1 గం?ల వరకు జరుగనున్న గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ, పరీక్ష నిర్వహణ కొరకు 20 పరీక్షా కేంద్రాలకు ప్రాంతీయ సమన్వయకర్తను నియమించడం జరిగిందని, సమన్వయకర్త ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల పర్యవేక్షకులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవడంపై శిక్షణ ఇవ్వడంతో పాటు పోలీస్ బయోమెట్రిక్ అధికారుల ద్వారా బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు తగు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అభ్యర్థులకు అందించే ప్రత్యేక ఓ.ఎం.ఆర్. షీట్‌లు, పరీక్ష వ్రాసే విధానంపై తెలియజేయాలని, శుక్రవారం రోజున పరీక్ష సంబంధిత పత్రాలు, సామాగ్రి స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చడం జరుగుతుందని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, స్ట్రాంగ్‌రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు తరలించడంతో పాటు పరీక్ష ముగిసిన తరువాత తిరిగి హైదరాబాద్ పంపించే సమయంలో కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ఫ్లయింగ్ స్వాడ్‌తో అవసరమైన సిబ్బందిని నియమించాలని, పరీక్షా కేంద్రంలోని మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు ఇతర అంశాలను నిబంధనల ప్రకారం అనుమతించడం జరుగదని తెలిపారు. బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల వేలిముద్రలు, ఫోటోలు స్వీకరించడంలో పరికరం పని చేయని పక్షంలో నిబంధనల ప్రకారం వెంటనే మరొక పరికరాన్ని అమర్చాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో 3 సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని, ఇన్విజిలేటర్లకు సైతం మొబైల్ ఫోన్లు, డిజిటల్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో అవసరమైన త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఇతరత్రా సౌకర్యాలను సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు జిల్లాల వారిగా సమకూర్చడం జరిగిందని, జిల్లా స్థాయిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సామరస్యంగా రైతులందరికీ అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయం, వినియోగం జరుగకుండా వ్యవసాయ, పోలీసు శాఖ సమ్వయంతో టాస్క్‌ఫోర్ కమిటీ ఏర్పాటు చేసి కట్టుదిట్టమై చర్యలు చేపట్టాలని, ఫర్టిలైజర్ షాపుల యజమానులు తమ షాపులలో లభించే విత్తనాలు, ఎరువుల పూర్తి వివరాలు ప్రదర్శించాలని, రైతులు కొనుగోలు చేసిన వాటికి ఖచ్చితంగా రశీదు జారీ చేయాలని, తప్పనిసరిగా రిజిస్టర్లు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వంచే గుర్తించబడిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిగ దిగుబడి సాధించి లబ్ది పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని

తెలిపారు. జిల్లాలో విత్తనాలు, ఎరువుల షాపులలో జరుగుతున్న విక్రయాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో, భౌతికంగా నిల్వలు పరిశీలించాలని, మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలో వివరాలు పరిశీలించి ప్రతి రోజు నిర్దేశిత

నమూనాలో నివేదిక అందించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో లభ్యత ఉన్న విత్తనాలు, ఎరువుల వివరాలు రైతులందరికీ తెలిసేలా ప్రతి రోజు ప్రకటించాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రంలో 52 లక్షల ఆవాసాలకు నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటి అందించడం జరుగుతుందని, ఇంకా అవసరమైన ఉన్న ఆవాసాలను గుర్తించి తగు చర్యలు తీసుకునే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థినీ, విద్యార్థులకు ఒక జత ఏకరూప దుస్తులు అందించే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని, ఈ నెల 11వ తేదీన అవసరమైన మేర ఏకరూప దుస్తులను సిద్ధం చేసి సమకూర్చుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి సహాయం కొరకు జిల్లాలో ప్రత్యేక హెల్ప్‌లైన్ నం.08'736-250500 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలను నిరోధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు పంట సాగు చేసి రైతులు లబ్ది పొందే అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దుస్తుల కుట్టు కేంద్రాలను అధికారులు ప్రతి రోజు సందర్శిస్తూ పనుల పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మిషన్ భగీరథ ఈ. ఈ. జి.వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, ప్రాంతీయ సమన్వయకర్త డా? చక్రపాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులను విజయవంతంగా

# నిర్వహించడంలో వాలంటీర్ల పాత్ర ప్రశంసనీయం...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- చిన్నారులను మంచి దిశలో గైడ్ చేయడంలో కీలక పాత్ర పోషించారు**






ప్రజా గొంతుక పెద్దపల్లి :
జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వేసవి కాలంలో విజయవంతంగా సమ్మర్ క్యాంప్ లు నిర్వసించడంలో వాలంటీర్లుగా పని చేసిన విద్యార్థులు చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు

గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా క్యాంపులను నిర్వసిస్తున్న విద్యార్థులను అభినందిస్తు ఏర్పాటు చేసిన పిల్లల సందడి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు

భారత్ దేఖో బృందం ఆధ్వర్యంలో మార్చి 25 నుంచి జూన్ 6 వరకు 30 గ్రామాలలో విస్తృతంగా విద్యార్థులు వాలంటీర్లుగా పనిచేస్తూ చిన్నారులకు సమ్మర్ క్యాంపులను విజయవంతంగా నిర్వహించారని అన్నారు

సమ్మర్ క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించిన వాలంటీర్లు, వాలంటీర్ల తల్లిదండ్రులు తమ అనుభవాలను జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,,ప్రపంచంలో ఎవరూ శాశ్వతం కాదని, మానవ జీవితం చాలా స్వల్ప కాలం ఉంటుందని, మనం చేసిన పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని, ఆ దిశగా నేడు వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చిన్నారులకు సమ్మర్ క్యాంపు లను సమర్థవంతంగా నిర్వహించడం చాలా ప్రశంసనీయమని కలెక్టర్ కొనియాడారు

జిల్లా యంత్రాంగం, భారత్ దేఖో టీమ్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మర్ క్యాంపు ను విజయవంతం చేసేందుకు విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, అవసరమైన శిక్షణ తీసుకుని, క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు విజయవంతంగా సమ్మర్ క్యాంపును ఓపికతో పూర్తి చేశారని కలెక్టర్ తెలిపారు

మనం ప్రస్తుతం చేస్తున్న పని విలువ మనకు ఇప్పుడు తెలియదని భవిష్యత్తులో దాని విలువ తెలుస్తుందని కలెక్టర్ తెలియజేశారు

వాలంటీర్ గా సమ్మర్ క్యాంపులు నిర్వహించిన ప్రతి విద్యార్థి దాదాపు 20 మంది చిన్నారులపై తమ ప్రభావం చూపారని కలెక్టర్ పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధి, విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, పిల్లలను విద్యా వంతులుగా తీర్చిదిద్ది దేశంలో ఉన్న అసమానతలను తగ్గించడంలో మీ వంతు పాత్ర పోషించాలని కలెక్టర్ తెలిపారు

వాలంటీర్లు ఇదే స్ఫూర్తితో తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని, జీవితంలో మన లక్ష్యాలను సాధించే క్రమంలో అనేక ఇబ్బందులు, ఆటంకాలు ఎదురవుతాయని, వాటిని తట్టుకొని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు

మన చుట్టూ ఉన్న సమాజంలో ప్రతి ఒక్కరికి అనేక ఫిర్యాదులు, సమస్యలు ఉంటాయని, కానీ సమస్యలను సరిదిద్దేందుకు ఎవరికీ ఆసక్తి సమయం ఉండదని, సమాజంలో మనం ఆశిస్తున్న మార్పు మన నుంచి ప్రారంభం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు

ప్రస్తుతం వాలంటీర్లు ప్రారంభించిన ఈ స్ఫూర్తి కొనసాగే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ప్రతివారం గ్రామీణ ప్రాంతంలో చిన్నారులతో విద్యార్థులు క్యాంపులు నిర్వహించేలా డిస్ట్రిక్ట్ ఫెలోషిప్ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని అన్నారు

2011 సమయంలో తాను 2 నెలల పాటు వాలంటీర్ గా పనిచేసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తరగతులు తీసుకోవడం జరిగిందని, ఆ విద్యార్థులతో గడిపిన సమయం, ఆ అనుభవాలు నేటికీ తనకు చాలా బాగా జ్ఞాపకం ఉన్నాయని, అదే విధంగా ఈ సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ వాలంటీర్లుగా పనిచేసి సమ్మర్ క్యాంపులు నిర్వహించిన విద్యార్థులను సన్మానించి, ప్రశంసిస్తూ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకడమిక్ అధికారి డాక్టర్ పీఎం షేక్, భారత్ దేఖో బృందం సభ్యులు అస్ర ఫాతిమా, గణేష్ గుడల, మహమ్మద్ మెహరీన్, వై.కోమల్, శ్రీవాణి, మీనాక్షి, విద్యార్థులు, వాలంటీర్లు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



ప్రజా గొంతుక ప్రతినిధి/వరంగల్:

వరంగల్ లోక్ సభ ఎన్నికలలో ఘన విజయం సాధించిన తర్వాత మొదటి సారిగా భద్రకాళి అమ్మవారిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండే విధంగా భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని,అలాగే వరంగల్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన తోడ్పాటును అందించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎంపీ కావ్య తెలిపారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హెడ్మాస్టర్ వినతి



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బడి బాట కార్యక్రమంలో భాగంగా సూరిపల్లి హైస్కూల్లో గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు బత్తుల పరమేశ్వర్ , అధ్యక్షతన మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మహమ్మద్ రజియా, ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ మాట్లాడుతూ గ్రామ మహిళ సమైక్య అధ్యక్షులు తమ తమ గ్రూపులోని మహిళ మణులకు మీటింగ్ ఏర్పాటు చేసుకొని గ్రూప్ సభ్యులందరి మీయొక్క పిల్లలందరినీ మరియు గ్రామంలో బడికి వెళ్లే పిల్లలందరినీ సూరిపల్లి హైస్కూల్లో చేర్పించే విధంగా అందరితో మాట్లాడవలసిందిగా కమిటీ సభ్యుల కోరారు అదేవిధంగా ఉపాధ్యాయ బృందాన్ని వివిధ గ్రూపులుగా ఏర్పాటు చేసి తండాలకు చుట్టుపక్కల గ్రామాలకు బడిబాటలో వెళ్లి అత్యధిక సంఖ్యలో విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించవలసిందిగా హెడ్మాస్టర్ సూచించారు ఈ సమావేశంలో సూరిపల్లి గ్రామ, ఎంపీటీసీ మాదాటి శారద శ్రీనివాసు, సూరిపల్లి పిఎస్ హెడ్మాస్టర్ భోజ్య నాయక్ , మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ,చైర్మన్లు మహమ్మద్ రజియా, బత్తిని శశిరేఖ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఇప్పబద్ద సేకరణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

ఆదివాసీలకు పోడు వ్యవసాయం,అటవీ ఉత్పత్తుల సేకరణ ద్వారానే ప్రధానంగా ఆదాయం వస్తుంది.అందుకే మారుమూల గ్రామాల ఆదివాసీలు వివిధ సీజన్లలో అడవిలో పండే పండ్లు,పుట్టతేనే,జిగురు వంటి ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకొని వచ్చే సొమ్ముతో తమ జీవితాన్ని గడుపుతారు.భద్రాచలం ఏజెన్సీలో జనవరి నెల నుండి మార్చి నెల వరకూ విప్ప పూలు సేకరించిన ఆదివాసీలు ఆ తర్వాత తునికాకు సేకరించడం మొదలుపెట్టారు.తునికాకు సేకరణ కూడా తుది దశకు చేరడంతో ఇప్పుడు విప్ప బద్దల సేకరణలో నిమగ్నమయ్యారు.విప్ప కాయలను సేకరించి వాటిని ఎండబెట్టి పగులగొట్టగా వచ్చిన విప్ప బద్దలను కొంత భాగం అమ్ముకొని మరికొంత భాగం గానుగ ఆడించి నూనెను సంవత్సరం పాటు వంటలలో వినియోగిస్తారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

-రైతులు అన్ని రకాల పంటలు సాగు చేసుకోవాలి జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజాగొంతుక న్యూస్ :



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో వానాకాలం పంటల సాగులో ముందస్తు ప్రణాళిక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఆర్ ఏ ఆర్ఎస్ నుండి వాతావరణం లోని మార్పులు వర్షం ఎప్పుడు వస్తుందో గమనించి రైతులకు ముందస్తు సమాచారాన్ని తెలియజేస్తున్నామని అన్నారు ప్రతి రైతు వారి పొలంలోని మట్టి పరీక్షలు చేయించుకొని దానికి అనుగుణంగానే ఎరువులు వాడుకోవాలని సూచించారు, చీడపీడల యాజమాన్య పద్ధతుల గూర్చి వివరించారు, వివిధ పంటలలో ముందస్తు అంచనా ధరల సమాచారంని, కూరగాయ సాగులో మెలకువల గూర్చి తెలిపారు,వానకాలం యాసంగిలో ఏ రకమైన వరి విత్తనాలు విత్తుకోవాలో శాస్త్రవేత్త వివరించారు వరి మొక్కజొన్న పసుపు కంది పత్తి లాంటి పంటల్లో యాజమాన్య పద్ధతుల గూర్చి వివరించారు జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఒక్క వరి పంట పైన ఆధారపడకుండా అన్ని రకాల పంటలు పండించాలని చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, పామాయిల్ లాంటి పంటలు వేసుకోవాలని అన్నారు,దత్తత గ్రామ రైతులు శాస్త్రవేత్తల సలహాలు సూచనలతో పంటలు సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది ఇతర గ్రామాల వారికి ఆదర్శంగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో దత్తత గ్రామ ఇన్చార్జ్ డాక్టర్ డి ఏ రజినీ దేవి, శాస్త్రవేత్తల బృందం, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు అత్తినేని శంకర్, సంఘం డైరెక్టర్లు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీ ని అరికట్టాలి

- ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యని అందించాలి
- ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ప్రైవేట్ విద్యా సంస్థల నిలువు దోపిడీ ని అరికట్టడం తో పాటు,విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యని అందించాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు.ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని,ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.జిల్లాలో అనుమతులు లేకుండా కొన్ని ప్రవేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్ చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని,ఫీజులకు హద్దులు లేకుండా మితిమీరి పెంచుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం వేస్తున్నారని అన్నారు.విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని,మండల విద్యాశాఖ అధికారుల పర్మిషన్ లేకుండా పాఠశాలలు నడుపుతూ ఎల్.కె.జి విద్యార్థులకే 20 వేల పైన ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దండుకుంటున్నా,అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫామ్,నోట్ బుక్స్ అమ్మకాలను నిషేధించాలని,గుర్తింపు లేని పాఠశాలలతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు



నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దాసగాని సుమ,జిల్లా సహాయ కార్యదర్శి యకన్న రాథోడ్,నాయకులు సంజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డ

-భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్

భువనగిరి జూన్ 6 ప్రజా గొంతుక. ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని రెండు లక్షల 25 వేల మెజార్టీతో గెలిపించిన భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ అన్న గెలుపును తన భుజాల మీద వేసుకున్న టువంటి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ముఖ్యంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం



జరిగింది.పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో బూత్ స్థాయిలో గడపగడపకు తిరిగి ప్రచారం చేసినటువంటి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు, జిల్లా కమిటీ సభ్యులకు అసెంబ్లీ అధ్యక్షులకు, అసెంబ్లీ కమిటీ సభ్యులకు, మండల అధ్యక్షులకు, కార్యకర్తలకు... ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.. రాబోయే రోజుల్లో మన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి జరుగుతుందని ఈ ప్రజా ప్రభుత్వ పాలనలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు అందరికీ సంక్షేమ పథకాలను అందుతాయని విద్యార్థులకు నిరుద్యోగులకు రైతులకు మహిళల అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రభుత్వ నడుస్తుందని తెలియజేశారు..

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు వైరాపట్టణానికి చెందిన కూరగాయల అన్నపూర్ణ సన్స్ గారాల పట్టి భారతి పుట్టినరోజు సందర్భంగా వారి నాయనమ్మ తాతయ్య శ్రీనివాస రావు - అన్నపూర్ణ వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అల్పాహారం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది

ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి అల్పాహారం అందజేసిన శ్రీనివాసరావు అన్నపూర్ణ దంపతులకి ప్రత్యేక ధన్యవాదాలు భారతి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వారి శ్రేయోభిలాషులు తెల్లం రమేష్- శైలజ దంపతులు ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులు తాళ లేక మహిళ ఆత్మహత్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



వరకట్న వేధింపులు తాళ లేక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఏన్కూరు ఎస్సీ కాలనీకి చెందిన పూనెం విజయ (23) మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.పోలీసుల కథనం ప్రకారం ఏన్కూరు ఎస్సీ కాలనీకి చెందిన చిలుకూరి అఖిల్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం,వేములవాడ గ్రామానికి చెందిన పూనెం విజయతో ఏడాది క్రితం ప్రేమ వివాహం జరిగింది. కొన్ని నెలల నుండి తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి.అత్త శిరోమణి, భర్త అఖిల్, ఆడబిడ్డ కీర్తన తరచూ వేధిస్తున్నారని, కట్నం డబ్బులు తీసుకుని వస్తేనే ఇంటికి రావాలని వేధించడం వల్ల అవి భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది.

తన బిడ్డను భర్త, అత్త, ఆడబిడ్డ కలిసి చంపారని మృతురాలి తల్లి సమ్మక్క ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ బాదావత్ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అడవి నుండి తప్పిపోయి గ్రామానికి వచ్చిన చుక్కల దుప్పి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అమ్రాబాద్ మండలం అమ్రాబాద్ రిజర్వ్ టైగర్ అటవీ ప్రాంతంలోని వన్యప్రాణి అయిన చుక్కల దుప్పి గురువారం ఉదయం అదుపుతప్పి అడవి నుండి మండలంలోని బి కే తిరుమలాపూర్ గ్రామంలోని ఒక ఇంటిలోకి దుప్పి చొరబడింది.గ్రామస్తులు ఆ ఇంటిలోనే దుప్పిని బంధించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని అటవీ క్షేత్ర అధికారి ఆదిత్య ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధికు ద్వారా తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాకు సమాచారం అందిన వెంటనే మా రిస్క్యూటివ్ తిరుమలాపూర్ గ్రామానికి చేరుకొని చుక్కల దుప్పిని బంధించి తదుపరి వెటర్నరీ అధికారిచే చికిత్స అందించి అనంతరం రికవరీ వాహనంలో దానిని తీసుకెళ్లి తిరిగి అడవిలో వదిలేసామన్నారు. గ్రామస్తులు అడవిలో నుంచి వచ్చిన వన్యప్రాణి కి ఎలాంటి హాని తలపెట్టకుండా సమాచారం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మంచి మనసున్న ఆత్మీయ సోదరుడు



ప్రజా గొంతుక ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా మున్సిపాలిటీ//

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ లోని అక్షర కిరణం" ఆత్మీయ కుటుంబ సభ్యులు..పూజిత మెడికల్ స్టోర్"యజమాని" మా ఆశ్రమం పిల్లలకు.. ఫ్రీగావైద్యం అందిస్తున్న డాక్టర్ కృష్ణా రెడ్డి యొక్క కుమార్తె "పూజిత" పుట్టిన రోజు సందర్భంగా అక్షర కిరణం" మానసిక వికలాంగుల ఆనంద నిలయం. లోని పిల్లలకు "అన్నదానం" చేశారు.. పూజిత మీకు "అక్షర కిరణం" తరుపున జన్మదిన శుభాకాంక్షలు.. ఈలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆయురారోగ్యాలతో.. వర్ధిల్లాలని.కోరుకుంటూ.. సదా మీ సేవలో మీ మేదరి పరంద కిరణ్ కుమార్

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 06/06**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామం లో తన శిష్యుడు అయినటువంటి దురిశెట్టి కుమారస్వామి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. కుమారస్వామి గురువు కాలేశ్వరం నర్సయ్య ప్రస్తుత శాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆ కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం అందించారు కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు...

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**– జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహణ**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన విద్యా బోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,, విద్యా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని వారి పిల్లలను తప్పనిసరిగా చదివించాలని, ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలలో నమోదయ్యే దిశగా బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం జూన్ 6 నుంచి జూన్ 19 వరకు నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపారు

జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని, బట్టీపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస్తూ కొత్త బోధనా పద్ధతులను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని, దీని ఫలితంగా ఇటీవలే వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 97 శాతం మేర విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలను సాధిస్తున్నామని , ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారుప్రభుత్వ పాఠశాలల్లో రెగ్యులర్ గా ప్రతి నెల పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నా మని,





విద్యార్థుల పురోగతే లక్ష్యంగా ఎప్పటి కప్పుడు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ కృషి చేయడం జరుగుతుందని అన్నారు

ప్రపంచంలోనీ అనేక దేశాలు విఫలమైన చంద్రయాన్ ప్రయోగాన్ని మన భారత శాస్త్రవేత్తలు విజయవంతం చేశారని, అటువంటి శాస్త్రవేత్తలు సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించడంతో పాటు వారికి అవసరమైన యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారుప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకునే విధంగా తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారుఅనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లోని విద్యార్థులతో సంభాషిస్తూ వారు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రణాళిక ప్రకారం చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి మాట్లాడుతూ,, జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారువిద్యార్థులకు ముఖ్యమైన పాఠ్యాంశాలను వివరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ కార్నర్లను ఏర్పాటు చేశామని, గ్రంథాలయంలో విద్యార్థుల కోసం మంచి కథల పుస్తకాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చాలని, అనవసరంగా ప్రైవేటు పాఠశాలల్లో చేర్చి డబ్బు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఐఐటి, నీట్ ఫలితాల్లో మంచి ప్రదర్శన కనబరుస్తున్నా రని, క్రీడా పోటీలలో సైతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అధికంగా రాణిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి పేర్కొన్నారుకార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల అకడమిక్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్ మాట్లాడుతూ, పెద్ద బొంకూర్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, ఆట స్థలం అందుబాటులో ఉన్నాయని, మంచి నైపుణ్యం, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల బృందంచే బోధన చేస్తున్నారని, వీటిని వినియోగించుకుంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారుకార్యక్రమంలో పాల్గొన్న పెద్దబొంకూర్ జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. సుదర్శన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు, రెండు జతల స్కూల్ యూనిఫామ్స్, రుచికరమైన మధ్యాహ్న భోజనం, అనుభవం కలిగిన ఉపాధ్యాయు లచే బోధన, 6 నుంచి 10వ తరగతి లకు ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందని అన్నారుగ్రామంలో ఇంటింటికి సర్వే నిర్వహించి ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే దిశగా అవసరమైన కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నాయని, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వ్యక్తిగతంగా వారి అభివృద్ధికి పర్యవేక్షిస్తామని, విద్యార్థులు శారీరకంగా అభివృద్ధి చెందేందుకు పాఠశాలలో క్రీడా ప్రాంగణం అందుబాటులో ఉందని, పాఠశాలల్లో అవసరమైన ప్రయోగశాల, ఐ.ఎఫ్.పి ద్వారా డిజిటల్ విద్య బోధన అందిస్తున్నామని అన్నారుఅనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా చేరుతున్నవిద్యార్థులకు అడ్మిషన్ ఫారం అందజేశారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సమత, అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్, ఏపీఎం సంపత్, అంగన్వాడీ టీచర్స్ సుధా, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల విద్యా, ఆరోగ్యం, సామాజిక విలువలపై అవగాహన, సదస్సు





**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:** ఆదివాసీల విద్య, ఆరోగ్యం, వైద్యం, సామాజిక విలువలపై అవగాహన కల్పిస్తూ గురువారం కొత్తపల్లి గ్రామంలో జనహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా వికాసం – వ్యక్తిత్వ వికాసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్య గురించి అవగాహన కల్పిస్తూ విద్య వల్ల కూర్చున్న చోటే ప్రపంచాన్ని మొత్తం చుట్టి రావచ్చని, చదువు వల్ల ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుసుకోవచ్చని, కావున తల్లిదండ్రులు ఏదో ఒక రకంగా కష్టపడి వారి పిల్లల కు సరైన విద్య అందించాలని కోరారు. అదేవిధంగా మూఢనమ్మకాలతో ఆరోగ్యం పాడు చేసుకోకుండా సరైన సమయంలో సరైన వైద్యం చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఇక జీవనశైలి విషయానికి వస్తే మన ఆదివాసీల జీవనశైలి, సాంస్కృతి, సాంప్రదాయాలు విభిన్నమైనవని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డపై ఉండాలని పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ముర్రం వీరభద్రం, ఎటిడిఒ పూనెంనర్సింహరావు, ,మడకం మోతీరు హెచ్.ఎమ్, కారం సర్వేశ్వరావు హెచ్.ఎమ్, పీసోడి లక్ష్మయ్య టీచర్, పాయం వెంకటరత్నం టీచర్, పి ఈ టి హరిక్రిష్ణ, రేసు ఆదినారాయణమూర్తి,కొర్సా రామచంద్రయ్య,మాజీ ఉప సర్పంచ్ తెల్లం రామకృష్ణ, కణితి ముత్తయ్య, జనహిత ఫౌండేషన్, గ్రామపటేల్ కల్లూరి ప్రసాదు, శ్రీనివాసవర్మ, అపకనాగేశ్వరావు(టీచర్)సున్నం సత్యనారాయణ(హిందీటీచర్) హరిబాబు(ఎల్ఐసి ఏజెంట్) గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న లక్ష్మీనగరంలో ఉచిత వైద్య శిబిరం


**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:** ఈ నెల 9వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి లక్ష్మీనగరంలోని ఎస్ బి ఐ బ్యాంకు ప్రక్కనగల కిడ్స్ క్యాప్టివేషన్ పాఠశాల ప్రాంగణంలో సూర్య హాస్పిటల్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని భద్రాచలం పట్టణ ప్రముఖ సంఘ సేవకులు లయన్ గాదే మాధవరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం లో డాక్టర్ పవన్ రెడ్డి, డాక్టర్ గీతా పావని ఆధ్వర్యంలో కిడ్నీ సంబంధిత వ్యాధులు, డయాలసిస్, మూత్ర సంబంధిత వ్యాధులు, షుగర్, బిపి థైరాయిడ్, ఆస్తమా, కీళ్ల నొప్పులు, గ్యాస్ ట్రబుల్ సమస్య, లివర్ సమస్య, డెంగ్యూ ఫీవర్, మలేరియా, ఆస్తమా వంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయనున్నారు. కావున లక్ష్మీనగరం గ్రామ ప్రజలతో పాటుగా పరిసర ప్రాంత ప్రజలు కూడా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని లయన్ గాదే మాధవరెడ్డి కోరారు.




# గ్రూప్-1 పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలి

**–రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల కలెక్టరేట్, నస్పూర్:** జూన్ 9న జరుగనున్న గ్రూప్–1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి టి.జి.పి.ఎస్.సి. చైర్మన్ ఎం. మహేందర్‌రెడ్డి, టి.జి.పి.ఎ. రవిగుప్తా, ఇతర ఉన్నతాధికారులు, కమీషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ, విద్య, పంచాయతీ శాఖల అధికారులతో గ్రూప్–1 పరీక్ష నిర్వహణ, ఖరీఫ్ సంబంధిత విత్తనాలు, ఎరువులు, మిషన్ భగీరథ, ఏకరూప దుస్తుల తయారీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 9న ఉదయం 10.30 గం?ల నుండి మధ్యాహ్నం 1 గం?ల వరకు జరుగనున్న గ్రూప్–1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ, పరీక్ష నిర్వహణ కొరకు 20 పరీక్షా కేంద్రాలకు ప్రాంతీయ సమన్వయకర్తను నియమించడం జరిగిందని, సమన్వయకర్త ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల పర్యవేక్షకులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవడంపై శిక్షణ ఇవ్వడంతో పాటు పోలీస్ బయోమెట్రిక్ అధికారుల ద్వారా బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు తగు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అభ్యర్థులకు అందించే ప్రత్యేక ఓ.ఎం.ఆర్. షీట్‌లు, పరీక్ష వ్రాసే విధానంపై తెలియజేయాలని, శుక్రవారం రోజున పరీక్ష సంబంధిత పత్రాలు, సామాగ్రి స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చడం జరుగుతుందని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, స్ట్రాంగ్‌రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు తరలించడంతో పాటు పరీక్ష ముగిసిన తరువాత తిరిగి హైదరాబాద్ పంపించే సమయంలో కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ఫ్లయింగ్ స్వాడ్‌తో అవసరమైన సిబ్బందిని నియమించాలని, పరీక్షా కేంద్రంలోని మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు ఇతర అంశాలను నిబంధనల ప్రకారం అనుమతించడం జరుగదని తెలిపారు. బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల వేలిముద్రలు, ఫొటోలు స్వీకరించడంలో పరికరం పని చేయని పక్షంలో నిబంధనల ప్రకారం వెంటనే మరొక పరికరాన్ని అమర్చాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో 3 సి.సి. కెమెరాలు





ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని, ఇన్విజిలేటర్లకు సైతం మొబైల్ ఫోన్లు, డిజిటల్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో అవసరమైన త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఇతరత్రా సౌకర్యాలను సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు జిల్లాల వారిగా సమకూర్చడం జరిగిందని, జిల్లా స్థాయిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సామరస్యంగా రైతులందరికీ అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయం, వినియోగం జరుగకుండా వ్యవసాయ, పోలీసు శాఖ సమ్వయంతో టాస్క్‌ఫోర్ కమిటీ ఏర్పాటు చేసి కట్టుదిట్టమై చర్యలు చేపట్టాలని, ఫర్టిలైజర్ షాపుల యజమానులు తమ షాపులలో లభించే విత్తనాలు, ఎరువుల పూర్తి వివరాలు ప్రదర్శించాలని, రైతులు కొనుగోలు చేసిన వాటికి ఖచ్చితంగా రశీదు జారీ చేయాలని, తప్పనిసరిగా రిజిస్టర్లు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వంచే గుర్తించబడిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిగ దిగుబడి సాధించి లబ్ది పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో విత్తనాలు, ఎరువుల షాపులలో జరుగుతున్న విక్రయాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో, భౌతికంగా నిల్వలు పరిశీలించాలని, మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలో వివరాలు పరిశీలించి ప్రతి రోజు నిర్ధేశితనమూనాలో నివేదిక అందించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో లభ్యత ఉన్న విత్తనాలు, ఎరువుల వివరాలు రైతులందరికీ తెలిసేలా ప్రతి రోజు ప్రకటించాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రంలో 52 లక్షల ఆవాసాలకు నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటి అందించడం జరుగుతుందని, ఇంకా అవసరమైన ఉన్న ఆవాసాలను గుర్తించి తగు చర్యలు తీసుకునే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థినీ, విద్యార్థులకు ఒక జత ఏకరూప దుస్తులు అందించే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని, ఈ నెల 11వ తేదీన అవసరమైన మేర ఏకరూప దుస్తులను సిద్ధం చేసి సమకూర్చుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ గ్రూప్–1 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి సహాయం కొరకు జిల్లాలో ప్రత్యేక హెల్ప్‌లైన్ నం.08'736-250500 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలను నిరోధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు పంట సాగు చేసి రైతులు లబ్ది పొందే అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దుస్తుల కుట్టు కేంద్రాలను అధికారులు ప్రతి రోజు సందర్శిస్తూ పనుల పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.


ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మిషన్ భగీరథ ఈ. ఈ. జి.వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, ప్రాంతీయ సమన్వయకర్త డా? చక్రపాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వజనరల్,ఆసుపత్రిలోరెగ్యులర్,గాసదరం క్యాంపులు...

**డిఆర్డిఏ అధికారులు.**

**ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.**

జోగులాంబ గద్వాల జిల్లాలోప్రతిమంగళవారం, బుధవారం,శుక్రవారం రెగ్యులర్ గాప్రభుత్వ జనరల్ వైద్యశాలలో సదరంక్యాంపులునిర్వహిస్తున్నట్లు డి ఆర్ డి ఏ అధికారులు తెలిపారు. కావున ఆయా కేటగిరీల వికలాంగులు, వికలాంగుల అర్హత సర్టిఫికేట్(క్రొత్త/రెన్యువల్) కోసం సదరం క్యాంపుకుహాజరుకావాలనుకునే వారుముందుగానే మీసేవ కేంద్రాలలో స్లాట్,బుకింగ్,చేసుకోవాలని డిఆర్డిఏఅధికారులు ఆయాకేటగిరీలవికలాంగులకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ :: జోగులాంబ గద్వాల

ప్రతిక ప్రకటన

జోగులాంబ గద్వాల జిల్లాలో సదరం క్యాంపులు ప్రతి మంగళవారం, బుధవారం మరియు శుక్రవారం రెగ్యులర్ గా ప్రభుత్వ జనరల్ వైద్యశాల, గద్వాల నందు క్యాంపులు నిర్వహించుటకు జిల్లా కలెక్టర్, జోగులాంబ గద్వాల్ గారి ఆదేశం వరకు నిర్ణయించనైనది. కావున వికలాంగుల అర్హత సర్టిఫికేట్ ( క్రొత్త / రెనివల్ ) కొరకు సదరం క్యాంపుకు హాజరు అగుటకు ముందుగానే మీసేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగు జూన్,2024 (01) ఒక మాసము చేసుకోవాల్సి వుంటుంది. కావున వారి యొక్క నిర్ణయించిన తేది ఆదారంగా గవర్నమెంట్ హాస్పిటల్, జోగులాంబ గద్వాలకు హాజరు కావలసినదిగా కోరడమైనది. అదేవిధంగా సదరం క్యాంపు హాజరైన వారికి ఆరోజే సదరం సర్టిఫికేట్ ఇవ్వబడుతున్నది. ఇట్టి సదరం వికలత్వ నిర్ధారణ పరీక్షలకు వచ్చే వారు మాస్కులు తప్పకుండా ధరించవలెను. కోవిడ్-19 నిబంధనలు తప్పకుండా పాటిస్తూ సదరం క్యాంపులకు రావలసినదిగా తెలియపరచడమైనది.

సదరం క్యాంపులు జూన్,2024 ప్రణాళిక

| మాసము మరియు తేది | దినం | సదరం క్యాంపు | క్రమ సంఖ్య | మాసము మరియు తేది | దినం | సదరం క్యాంపు | క్రమ సంఖ్య | మాసము మరియు తేది | దినం | సదరం క్యాంపు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 11.06.2024 | మంగళవారం | కంటి మరియు శారీరక మానసిక వికలత్వం (Visual Impairment, Mental Retardation, Mental Illness) | 1 | 12.06.2024 | బుధవారం | శారీరక వికలత్వం (Locomotor / OH) | 1 | 07.06.2024 | శుక్రవారం | చెవిటి మరియు మూగ వికలత్వం (Hearing Impairment) |
| 18.06.2024 | మంగళవారం | | 2 | 19.06.2024 | బుధవారం | | 2 | 14.06.2024 | శుక్రవారం | |
| 25.06.2024 | మంగళవారం | | 3 | 26.06.2024 | బుధవారం | | 3 | 21.06.2024 | శుక్రవారం | |
| | | | | | | | 4 | 28.06.2024 | శుక్రవారం | |

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి
డి.ఆర్.డి.ఓ :: జోగులాంబ గద్వాల

# వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**
**గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాల గురించి, జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.**

ములుగు జూన్ 6: వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతా ధికారులతో కలిసి, గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, త్రాగు నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, వానాకాలం పంట సీజన్ ప్రారంభమవు తుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబా టులో ఉన్నాయని, వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పట్టిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వ యంతో పని చేస్తూ, నకిలి విత్తనాలు ఎక్కడా విక్రయించ కుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీడ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వ హించాలని అన్నారు. వానా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసర మయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు ఉంచాలని తెలిపారు.పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబా టులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో



లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మంచి విత్తనాలు రైతులు వినియో గించాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఎక్కడ వ్యవసాయం ప్రారంభమ వుతుందో, ఎక్కడ నాట్లు వేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, విత్తనాలు అవసరమైన మేర అందుబా టులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పి.డి. యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయాలని, సదరు సమాచారాన్ని సైతం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని సీఎస్ సూచించారు. త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని , ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యేందుకు అవసర మైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమ ర్పించాలని సిఎస్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపులను విజయవంతంగా నిర్వహించడంలో వాలంటీర్ల పాత్ర ప్రశంసనీయం...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- చిన్నారులను మంచి దిశలో గైడ్ చేయడంలో కీలక పాత్ర పోషించారు**




ప్రజా గొంతుక పెద్దపల్లి : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వేసవి కాలంలో విజయవంతంగా సమ్మర్ క్యాంప్ లు నిర్వసించడంలో వాలంటీర్లుగా పని చేసిన విద్యార్థులు చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారుగురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా క్యాంపులను నిర్వసిస్తున్న విద్యార్థులను అభినందిస్తు ఏర్పాటు చేసిన పిల్లల సందడి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారుభారత్ దేఖో బృందం ఆధ్వర్యంలో మార్చి 25 నుంచి జూన్ 6 వరకు 30 గ్రామాలలో విస్తృతంగా విద్యార్థులు వాలంటీర్లుగా పనిచేస్తూ చిన్నారులకు సమ్మర్ క్యాంపులను విజయవంతంగా నిర్వహించారని అన్నారుసమ్మర్ క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించిన వాలంటీర్లు, వాలంటీర్ల తల్లిదండ్రులు తమ అనుభవాలను జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,,ప్రపంచంలో ఎవరూ శాశ్వతం కాదని, మానవ జీవితం చాలా స్వల్ప కాలం ఉంటుందని, మనం చేసిన పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని, ఆ దిశగా నేడు వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చిన్నారులకు సమ్మర్ క్యాంపు లను సమర్థవంతంగా నిర్వహించడం చాలా ప్రశంసనీయమని కలెక్టర్ కొనియాడారుజిల్లా యంత్రాంగం, భారత్ దేఖో టీమ్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మర్ క్యాంపు ను విజయవంతం చేసేందుకు విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, అవసరమైన శిక్షణ తీసుకుని, క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు విజయవంతంగా సమ్మర్ క్యాంపును ఓపికతో పూర్తి చేశారని కలెక్టర్ తెలిపారుమనం ప్రస్తుతం చేస్తున్న పని విలువ మనకు ఇప్పుడు తెలియదని భవిష్యత్తులో దాని విలువ తెలుస్తుందని కలెక్టర్ తెలియజేశారువాలంటీర్ గా సమ్మర్ క్యాంపులు నిర్వహించిన ప్రతి విద్యార్థి దాదాపు 20 మంది చిన్నారులపై తమ ప్రభావం చూపారని కలెక్టర్ పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధి, విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, పిల్లలను విద్యా వంతులుగా తీర్చిదిద్ది దేశంలో ఉన్న అసమానతలను తగ్గించడంలో మీ వంతు పాత్ర పోషించాలని కలెక్టర్ తెలిపారువాలంటీర్లు ఇదే స్ఫూర్తితో తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని, జీవితంలో మన లక్ష్యాలను సాధించే క్రమంలో అనేక ఇబ్బందులు, ఆటంకాలు ఎదురవుతాయని, వాటిని తట్టుకొని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారుమన చుట్టూ ఉన్న సమాజంలో ప్రతి ఒక్కరికి అనేక ఫిర్యాదులు, సమస్యలు ఉంటాయని, కానీ సమస్యలను సరిదిద్దేందుకు ఎవరికీ ఆసక్తి సమయం ఉండదని, సమాజంలో మనం ఆశిస్తున్న మార్పు మన నుంచి ప్రారంభం కావాలని కలెక్టర్ పేర్కొన్నారుప్రస్తుతం వాలంటీర్లు ప్రారంభించిన ఈ స్ఫూర్తి కొనసాగే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ప్రతివారం గ్రామీణ ప్రాంతంలో చిన్నారులతో విద్యార్థులు క్యాంపులు నిర్వహించేలా డిస్ట్రిక్ట్ ఫెలోషిప్ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని అన్నారు2011 సమయంలో తాను 2 నెలల పాటు వాలంటీర్ గా పనిచేసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తరగతులు తీసుకోవడం జరిగిందని, ఆ విద్యార్థులతో గడిపిన సమయం, ఆ అనుభవాలు నేటికీ తనకు చాలా బాగా జ్ఞాపకం ఉన్నాయని, అదే విధంగా ఈ సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ వాలంటీర్లుగా పనిచేసి సమ్మర్ క్యాంపులు నిర్వహించిన విద్యార్థులను సన్మానించి, ప్రశంసిస్తూ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకడమిక్ అధికారి డాక్టర్ పీఎం షేక్, భారత్ దేఖో బృందం సభ్యులు అస్ర ఫాతిమా, గణేష్ గుడల, మహమ్మద్ మెహరీన్, వై.కోమల్, శ్రీవాణి, మీనాక్షి, విద్యార్థులు, వాలంటీర్లు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగల అరెస్టు



ప్రజా గొంతుక న్యూస్ /సుల్తానాబాద్

ఆయా రాష్ట్రాలలో పోలీసుల కళ్ళు కప్పి తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనాలకు పాల్పడే అంతరాష్ట్ర దొంగలను పెద్దపల్లి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుండి 1,70,000 రూపాయల నగదు, 13.6 తులాల ఆభరణాలు, ఒక పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్నట్టు ఏసిపి జి.కృష్ణా తెలిపారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సిఐ కృష్ణ, జూలపల్లి ఎస్సై శ్రీధర్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్, పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు, ఏఎస్ఐ తిరుపతి, రత్నాకర్, హెడ్ కానిస్టేబుల్ నల్లవెల్లి సుధాకర్, పోలీస్ సిబ్బందిని రామగుండం కమిషనర్ రివార్డ్ తో అభినందించారు.

## మౌనం వీడితే మహిళ గెలిచినట్లే

**- మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు**
**- షీటీమ్స్ సభ్యులు**




ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్: మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దని మంచిర్యాల షీటీమ్ సభ్యులు తెలిపారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని నారాయణ హై స్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, టీచర్స్ తప్పని సరిగా పిల్లలను గమనిస్తు ఉండాలని, మౌనంగా, డల్ గా ఉన్న విద్యార్థులను గమనించి వారి సమస్యలు తెలుసుకోవాలి, లేకుంటే మాకు తెలిపిన మేము వివరాలు తెలుసుకుంటామన్నారు. మహిళలు, విద్యార్థులకోసం నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. టిచర్స్ తప్పని సరిగా పిల్లలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి వివరించాలన్నారు. కాలేజీ రోడ్డులో ఈవెటీజర్స్ ను పట్టుకొని కౌన్సిలింగ్ నిర్వహించమని అవసరమైతే కేసులు కూడ నమోదు చేస్తామని తెలిపారు. లైగింక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమలో షీటీమ్ సభ్యులు జ్యోతి, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభం



మనోహరాబాద్ 06జూన్(ప్రజా గొంతుక)

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో గురువారం ప్రారంభించారు.జూన్ 6 నుండి జూన్ 19 వరకు జరిగే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించినట్లు వారు తెలిపారు.ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో అనుభవం గల ఉపాధ్యాయులు కొత్త బోధన పద్ధతులతో విద్యను అందిస్తారని,ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించడంతోపాటు వారికి అవసరమైన యూనిఫాంలు,పాఠ్య,నోట్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు,అన్ని సౌకర్యాలను అందిస్తున్నట్లు వారు తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట స్వామి,ఉపాధ్యాయులు నర్సింగం,మమత,నాగిరెడ్డి,హరికృష్ణ,ఇందిర,కుమారస్వామి,గ్రామ కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన వివేక్ కుటుంబం



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వివేక్ వెంకటస్వామి కుటుంబం గురువారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు.పెద్దపల్లి లోక్ సభ సభ్యుని గా గడ్డం వంశీ గెలుపొందిన సందర్భంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి కుటుంబం గురు వారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎంపీగా గెలుపొందిన వంశీని రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు..

## సుందిళ్ల,అన్నారం ప్రాజెక్టలను సందర్శించినున్న మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

ప్రజా గొంతు పెద్దపల్లి : రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పర్యటన వివరాలు శుక్రవారం నాడు మధ్యాహ్నం గం. 12-30 లకు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి జిల్లాలో ఉన్న సుందిళ్ల బ్యారేజీని సందర్శించి, అక్కడ ఎన్.డి.ఎస్.ఏ సూచనల మేరకు జరుగుతున్న మరమ్మత్తు, వరద ముప్పు నివారణ పనులను పర్యవేక్షిస్తారు అనంతరం మధ్యాహ్నం గం.1-00 లకు మంత్రి అన్నారం బ్యారేజీ సందర్శనకు బయలుదేరుతారు.

TOUR PROGRAMME OF HON'BLE MINISTER FOR IRRIGATION & CAD DEPARTMENT, FOOD & CIVIL SUPPLIES, GOVERNMENT OF TELANGANA-
VISIT TO KALESHWARAM PROJECT-LINK-I BARRAGES

| DATE & DAY | TIME | | PROGRAMME |
|---|---|---|---|
| 07.06.2024 (Friday) | 11.40 AM | Dep. | Departure from Begumpet to Sundilla Barrage Site |
| | 12.30 PM | Arr. | Arrival at Sundilla Barrage Site |
| | 12.30 PM to 1.00 PM | | Inspection of Sundilla Barrage |
| | 1.00 PM | Dep. | Departure from Sundilla Barrage Site |
| | 1.15 PM | Arr. | Arrival at Annaram Barrage site |
| | 1.15 PM to 1.45 PM | | Inspection of Annaram Barrage |
| | 1.45 PM | Dep. | Departure from Annaram Barrage |
| | 2.00 PM | Arr. | Arrival at Medigadda Barrage site |
| | 2.00 PM to 3.00 PM | | Lunch at Medigadda Barrage and Interaction with Media |
| | 3.00 PM to 4.00 PM | | Inspection of Medigadda Barrage |
| | 4.00 PM | Dep. | Departure from Medigadda Barrage to Begumpet |
| | 5.00 PM | Arr. | Arrival at Hyderabad |

## రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్ సాధించిన ముద్దమల్ల అజయ్







ప్రజా గొంతుక ఓదెల : హన్మకొండ వేదికగా జరిగిన 10వ రాష్ట్ర స్థాయి యూత్ బాయ్స్ అండ్ గర్ల్స్ ,మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి దాసరి పద్మ హన్మయ్య జడ్పిహెచ్ఎస్ కనగర్తి జె విద్యార్థి ముద్దమల్ల అజయ్ కుమార్ కిడ్స్ జావెలిన్ త్రో రాష్ట్ర స్థాయి బంగారు పతకం సాధించాడు వేసవి సెలవుల్లో అత్లేటిక్స్ క్యాంప్ లో నెల రోజుల శిక్షణ రాష్ట్ర స్థాయి పతకం సాధించడానికి ఎంతగానో ఉపయోగ పడింది. క్యాంప్ ద్వారా జావెలిన్, లాంగ్ జంప్,రన్నింగ్ లో శిక్షణ కోసం ప్రతిరోజూ ఉదయం సాయంత్రం మెళకువలు నేర్పించారు కోచ్ స్తానికి జడ్పీహెచ్ఎస్ పిఈటి విష్ణు కి, క్యాంప్ ఏర్పాటు చేసిన పెద్దపల్లి డైసో సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అనారోగ్యం బారిన పడిన ఆర్ఎంపీ వైద్యునికి కంబాల శివలీల ఫౌండేషన్ చేయూత.




ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

గుర్రంపోడు మండలం మొసంగి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు మహేశ్వరం చంద్రమౌళి గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని గురువారం కంబాల శివలీల ఫౌండేషన్ చైర్మన్ శివలీల మొసంగి గ్రామానికి వెళ్లి అన్న భీముని ప్రభాకర్ అన్నపూర్ణ, ఆర్ఎంపీ వైద్యుడు బడుగుల శ్రీనివాస్ యాదవ్,జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.డీ మునీర్ షరీఫ్ మొదలగు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 50 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులను చంద్రమౌళి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా శివలీల మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు వచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక సేవాకర్తలు దాసోజు కృష్ణమా చారి,బడుగుల శ్రీనివాస్ యాదవ్, కటకం శివ తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**




ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల్ కలెక్టరేట్, నస్పూర్: జిల్లాలోని రైస్‌మిల్లుల సామర్థ్యం మేరకు కేటాయించిన సి.ఎం. ఆర్. లక్ష్యసాధన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఉమారాణి, జిల్లా మేనేజర్ గోపాల్‌తో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్‌మిల్లుల యజమానులతో సి.ఎం. ఆర్. ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైస్‌మిల్లుల సామర్థ్యం మేరకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఆయా రైస్‌మిల్లులలో హమాలి కొరత, యంత్రాల మరమ్మత్తు ఇతరత్రా కారణాలతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకుంటూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, సకాలంలో సి.ఎం.ఆర్. ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు, రైస్‌మిల్లర్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం మంచిర్యాల జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేసి జిల్లాను ముందంజలో ఉంచాలని, ప్రతి రోజు పనిలో పురోగతి కనిపించాలని, రైస్‌మిల్లులకు కేటాయించిన లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్‌మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్న వితరణ

**అన్నదానం మహాధనం అని వారు పేర్కొన్నారు.**



ప్రజా గొంతుక /జూన్ 07(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మున్సిపాలిటీలోని కోట మైసమ్మ దేవాలయం సిద్ధంతీ బస్తిలో ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున కూటమైసమ్మ దేవాలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగాపాల్గొన్నవారు, కౌన్సిలర్ మేకల వెంకటేష్, మేకల ఆనంద ముదిరాజ్, మేకల పవన్ మేకల,బాలకృష్ణ,ప్రవీణ్,శ్రీనివాస్,లడ్డు,ఉదయ్,రమేష్ నాని,బాలు,నరేందర్,చింటూ,చంటిఅభి బస్తీ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అన్నదానం మహాధనం అని వారు పేర్కొన్నారు..



# పాపం పసివాళ్లు




- ఒకే గదిలో నాలుగు అంగన్‌వాడీ సెంటర్లు
- అదే గదిలో వంట సరుకులు..వంట
- ఎనిమిదేండ్లుగా అక్కడే..
- ఈ విద్యా సంవత్సరంలోనైనా విముక్తి కలిగేనా?

ముస్తాబాద్:

పసివాళ్లు.. ప్రశాంతంగా ఆడుతూపాడుతూ గడిపేందుకు.. పిల్లలు పడుకునేందుకు విశాలంగా ఉండాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు.. ఇరుకు గదుల్లో.. అదీ ఒకే గదిలో నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలను నడిపిస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఎనిమిదేండ్లుగా అక్కడే చిన్నారులు సతమతమవుతున్నారు. ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పిల్లలకు చిన్న వయస్సు నుండే బలమైన పౌష్టిక ఆహారంతోపాటు మంచి విద్యాబుద్ధులు అలవడేలా అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశాయి. కానీ సొంత భవనాలు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో, అద్దె గదుల్లో ఒక్కో చోట రెండు, నాలుగేసి సెంటర్లతో నెట్టుకొస్తున్నారు. ఆ కేంద్రాలకు ప్రభుత్వం అందించే సరుకులు కూడా అదే గదిలో భద్రపరచడంతో చిన్నారులు, టీచర్లు, ఆయాలు నానా తంటాలు పడుతున్నారు. సొంత భవనాల ఏర్పాటుకు ప్రభుత్వం పూర్తి నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రారంభించిన భవనాల పనులను కూడా కాంట్రాక్టర్లు మధ్యలోనే వదిలేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో 22గ్రామాలు ఉండగా, అంగన్వాడీ కేంద్రాలు 52 ఉన్నాయి. అందులో సొంత భవనాలు ఏడు మాత్రమే ఉన్నాయి. మిగతావన్నీ చాలీచాలని ఇరుకైన ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఒక గదిలో నడిపిస్తున్నారు. ముస్తాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకే గదిలో నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు సామాగ్రి కూడా అందులోనే ఉంచి, అందులోనే వంట చేస్తూ చాలా ఇబ్బందుల మధ్య గడుపుతున్నారు. ఈ నూతన విద్యా సంవత్సరంలోనైనా సెంటర్లకు భవనాల సాకారానికి అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంతంగా గదులు అందుబాటులోకి వచ్చేదాకా సెంటర్లు అన్నింటికీ విడివిడిగా ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# దోస్త్ తొలివిడతలో 76,720 మందికి సీట్ల కేటాయింపు




- ఇంగ్లీష్ మాధ్యమంలో 72,431 మంది ప్రవేశం
- కామర్స్‌లో 28,655 మందికి కేటాయింపు
- 12 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు
- 70 కాలేజీల్లో జీరో అడ్మిషన్లు : బుర్రా వెంకటేశం, లింబాద్రి

– హైదరాబాద్:
రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యు, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు సంబంధించి తొలి విడత సీట్లను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి కేటాయించారు. గురువారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దోస్త్ తొలివిడతలో 1,04,784 మంది నమోదు చేసుకున్నారని వివరించారు. వారిలో 81,769 మంది వెబ్‌ఆప్షన్లు నమోదు చేశారని చెప్పారు. 76,290 మందికి సీట్లు కేటాయించామన్నారు. తక్కువ వెబ్‌ఆప్షన్లను నమోదు చేసిన 5,479 మందికి సీట్లు కేటాయించలేదని వివరించారు. మొదటి ప్రాధాన్యత ద్వారా 55,124 మంది, రెండు, ఇతర ప్రాధాన్యత ద్వారా 21,166 మంది అభ్యర్థులు సీట్లు పొందారని చెప్పారు. 28,423 (37.26 శాతం) మంది అబ్బాయిలు, 47,867 (62.74 శాతం) మంది అమ్మాయిలు సీట్లు పొందిన వారిలో ఉన్నారని అన్నారు. ఇంగ్లీష్ మాధ్యమంలోనే 72,431 మంది సీట్లు పొందారని అన్నారు. తెలుగు మాధ్యమంలో 3,314 మంది, హిందీ మాధ్యమంలో ఐదుగురు, ఉర్దూ మాధ్యమంలో 540 మందికి సీట్లు కేటాయించామన్నారు. ఆర్ట్స్‌లో 7,766 (10.18 శాతం) మంది, కామర్స్‌లో 28,655 (37.56 శాతం) మంది, లైఫ్ సైన్సెస్‌లో 15,301 (20.06 శాతం) మంది, ఫిజికల్ సైన్సెస్‌లో 14,964 (19.61 శాతం) మంది, డేటా సైన్స్ ఏఐఅండ్ ఎంఎల్‌లో 2,502 (3.28 శాతం) మంది, డీ ఫార్మసీలో 90 (0.12 శాతం) మంది, ఇతర కోర్సుల్లో 7,012 (9.19 శాతం) మందికి సీట్లు కేటాయించామని వివరించారు. దోస్త్ పరిధిలో 886 కాలేజీల్లో 3,84,748 సీట్లున్నాయని చెప్పారు. తొలివిడతలో 76,290 మందికి సీట్లు కేటాయించామని అన్నారు. డిగ్రీ కాలేజీల్లో ఇంకా 3,08,458 సీట్లు మిగిలాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70 కాలేజీల్లో జీరో అడ్మిషన్లు నమోదయ్యాయని వివరించారు. సీట్లు పొందిన అభ్యర్థులు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా రూ.500 లేదా రూ.వెయ్యి చెల్లించి శుక్రవారం నుంచి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు ఈనెల 12 వరకు ఉందని చెప్పారు. ప్రభుత్వ, విశ్వవిద్యాలయ కాలేజీల్లో సీట్లు పొందిన వారు ఈపాస్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం అర్హత పొందిన విద్యార్థులు సీటును రిజర్వ్ చేసుకునేందుకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ కోసం ఎలాంటి రుసుమును చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని అభ్యర్థులు సీట్లు కోల్పోతారనీ, దోస్త్ రిజిస్ట్రేషన్ రద్దవుతుందని స్పష్టం చేశారు. దోస్త్ తొలివిడత, రెండో విడత, మూడో విడతలో సీట్లు పొందిన అభ్యర్థులు ఈనెల 29 నుంచి వచ్చేనెల ఐదో తేదీ వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని వివరించారు. రిపోర్టు చేయకుంటే ఆ సీటు రద్దవుతుందని చెప్పారు. దోస్త్ రెండో విడత రిజిస్ట్రేషన్, వెబ్‌ఆప్షన్ల నమోదు ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైందన్నారు. అందుకోసం తుది గడువు ఈనెల 14 వరకు ఉందని అన్నారు. ఈనెల 18న సీట్లు కేటాయిస్తామని చెప్పారు.

**జేఎన్టీయూలోనూ పార్ట్‌టైం బీటెక్ : బుర్రా వెంకటేశం**

జేఎన్టీయూ హైదరాబాద్‌లోనూ పార్ట్‌టైం బీటెక్‌లో చేరేందుకు అవకాశముందని బుర్రా వెంకటేశం అన్నారు. ఈసెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అందులో చేరేందుకు అర్హులని వివరించారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో ఉన్న కోర్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇప్పటికే ఓయూలో ఉన్న ఈ విధానాన్ని జేఎన్టీయూహెచ్ లోనూ అమలు చేస్తున్నామని అన్నారు.

**99.40 శాతం టాప్ మార్కులతో అలేఖ్యకు మహిళా వర్సిటీలో సీటు**

ఇంటర్‌లో 99.40 శాతం టాప్ మార్కులతో తమ్మ అలేఖ్య తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయంలో లైఫ్ సైన్స్‌లో సీటు పొందారని బుర్రా వెంకటేశం, లింబాద్రి చెప్పారు. 99.30 శాతం మార్కులతో కదం అంకిత, బానోతు అంజలి ఫిజికల్ సైన్స్‌లో, 99.20 శాతం మార్కులతో మునావర్ ఫాతిమా లైఫ్ సైన్స్‌లో, అవే మార్కులతో గునుగుంట్ల నమ్రత ఫిజికల్ సైన్స్‌లో, నూకల శివశంకర్, కొర్రా కౌసల్య ఆర్ట్స్‌లో సీట్లు పొందారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, కళాశాల విద్యాశాఖ జేడీలు జి యాదగిరి, రాజేందర్‌సింగ్, ఏజీవో పి బాలభాస్కర్, దోస్త్ అకడమిక్ కోఆర్డినేటర్ సౌందర్య జోసెఫ్, టెక్నికల్ కోఆర్డినేటర్ యమునారాణి, సీజీజీ ఏడీ గజేంద్రబాబు, దోస్త్ అడ్మిషన్ల కోఆర్డినేటర్ డి వసుంధర, హెల్ప్‌డెస్క్ కోఆర్డినేటర్ ఎం విజయరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ సిహెచ్ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.